


# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

45 ఏళ్ళ నా రాజకీయ జీవితం మీద మచ్చ వేయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. కానీ ఎవరివల్లా కాలేదు. ఎందుకంటే నిప్పులా బతికా. తెలుగు ప్రజల బాగు గురించి ఆలోచించడం తప్ప, నాకు మరొక ధ్యాస ఉండదు. ప్రజల గురించి పోరాడుతున్నా కాబట్టే ఈ రోజు ఈ బెదిరింపులు... అక్రమ అరెస్టులు. ఇవి ఏవీ నన్ను, నా ప్రజల నుండి వేరుచేయలేవు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



## ఆత్మీయ ఆలింగనం!

3

# టీడీపీ, జనసేన కలిసే పోటీ

## స్పష్టం చేసిన పవన్

- చంద్రబాబు అరెస్ట్ ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపే
- గతంలో విధానపరంగానే ఆయనతో విభేదించా
- ఆయన శక్తి, సామర్థ్యాలను నేను ఎప్పుడూ తక్కువగా చూడలేదు
- సైబర్ సిటీ నిర్మించిన వ్యక్తికి ఈ దుస్థితి ఏమిటని బాధపడ్డా
- జగనే పెద్ద నేరగాడు, దోపిడీదారు
- రాష్ట్రంలో అడ్డగోలు దోపిడీ.. అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘనలు
- ఎవరినీ వదలం.. అందరి సంగతీ తేలుస్తాం
- బీజేపీ కూడా మాతో కలిసి వస్తుందని ఆశిస్తున్నా
- చంద్రబాబు అరెస్ట్ వెనుక బీజేపీ ఉందనుకోవటం లేదు

4



## చంద్రబాబు సింహం.. దేనికీ భయపడరు

### జైల్లో ఉన్నా సైకో జగన్‌కు చెమటలు పట్టిస్తున్నారు: లోకేష్



- జనసేనతో కలిసి ప్రభుత్వ దమనకాండపై యుద్ధం
- ఇది రాష్ట్రం మేలుకోరి తీసుకున్న నిర్ణయం
- బీజేపీ మాతో వస్తుందా లేదా అన్నది ఆ పార్టీయే చెప్పాలి
- ఏం తప్పు చేశారని చంద్రబాబును జైల్లో పెట్టారు
- సైకోను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి తాళం వేస్తాం
- నక్సలైట్లు, స్మగ్లర్లు ఉండే జైలులో చంద్రబాబుకు భద్రత ఉంటుందా?

2

## ఇక దెబ్బకు దెబ్బ..

# వేటుకు వేటు

### కలిసికట్టుగా రాష్ట్రాన్ని కాపాడుకుంటామన్న బాలకృష్ణ



2

## జగన్ కళ్లల్లో ఆనందం కోసం.. సంజయ్, పొన్నవోలు విన్యాసాలు: ధూళిపాళ్ల

6



**మహిళాగ్రహం!**

టీడీపీ అధినేత చంద్రబాబు వెంటనే విడుదల చేయాలంటూ విజయవాడ బెంజిసర్కిల్ వద్ద గురువారం మహిళలు ఆందోళనకు దిగారు.

## ఢిల్లీకి లోకేష్

రాజమహేంద్రవరం: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఎంపీ రామ్మోహన్ నాయుడుతో కలిసి రాజమహేంద్రవరం నుంచి ఆయన ఢిల్లీవెళ్లారు. తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో రాష్ట్ర పరిస్థితులను జాతీయస్థాయిలో లోకేశ్ వివరించనున్నారు. అలాగే చంద్రబాబు కేసు విషయమై సుప్రీంకోర్టు న్యాయవాదులతో చర్చించనున్నారు. రాష్ట్ర పరిస్థితులు, కక్ష రాజకీయాలపై పార్లమెంట్‌లోనూ చర్చించేలా తెదేపా వ్యూహం రచించినట్లు తెలుస్తోంది. దీనిపై పార్టీ ఎంపీలతో లోకేశ్ మాట్లాడనున్నారు. ఈ నెల 18 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్న సంగతి తెలిసిందే.

చైతన్యరథం

# చంద్రబాబు సింహం.. దేనికీ భయపడరు

## జైల్లో ఉన్నా సైకో జగన్‌కు చెమటలు పట్టిస్తున్నారు: లోకేష్

రాజమహేంద్రవరం: టీడీపీ అధినేత చంద్రబాబు జైల్లో ఉన్నా సైకో జగన్‌కు చెమటలు పట్టిస్తున్నారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ అన్నారు. రాజమహేంద్రవరంలో గురువా రం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో యుద్ధవాతావరణం సృష్టిస్తున్నా రని వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డా రు. టీడీపీ-జనసేన పొత్తుకు సంబంధించి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన ప్రక టనపై స్పందిస్తూ... ఏపీ చరిత్రలో కీలక నిర్ణయం తీసుకున్నామని.. కలిసి కట్టుగా జగన్ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన కలిసి వైసీపీ ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధమన్నా రు. ములాఖత్‌లో పవన్, బాలకృష్ణ, నేను చంద్రబాబుతో మాట్లాడాక ప్రభుత్వ దమన కాండపై యుద్ధం ప్రకటించాలని నిర్ణయిం చాం. టీడీపీ-జనసేన జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి అరాచక ప్రభుత్వంపై పోరాడతాం. బీజేపీ మాతో వస్తుందా లేదా అన్నది ఆపార్టీయే చెప్పాలి. చట్టాలు అతిక్ర మించిన వారిపై సివిల్ వార్ తప్పదు. 2024 ఎన్నికల్లో అందరం కలసి పోరాడు తాం. రాష్ట్ర చరిత్రలో ఇది కీలక నిర్ణయం. ఇది ప్రజల కోసం, ఏపీ ప్రజలు ప్రశాం తంగా బతకడంకోసం తీసుకున్న నిర్ణయం. అంతా కలసిపోరాడుతాం.. జనసేన,టీడీపీ నుండి కమిటీ వేస్తాం. రాబోయే రోజుల్లో పోరాటాన్ని ఉధృతంచేసి, సైకోను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి తాళంవేస్తాం. చంద్రబాబు సింహం లాంటి వ్యక్తి. దేనికీ భయపడరు. లోపల ఉన్నప్పటికీ సైకోజగన్‌కు చెమటలు పట్టిస్తున్నారు.ఆయన ఎక్కడున్నా ఆపలేరు. ఒక్క చాన్స్ అంటూ వచ్చిన జగన్‌కు ప్రజ లకు 151 సీట్లు,22 లోక్ సభ ఎంపీ సీట్లు ఇచ్చారు. కానీ సీఎం అయ్యాక తీసుకున్న తొలి నిర్ణయం కూడా విధ్వంసమే..ప్రజా వేదిక కూల్చేశారు. చంద్రబాబును ఎలాగై నా రిమాండ్ కు పంపాలన్నదే సైకో కోరిక అని లోకేష్ మండిపడ్డారు.

### సమస్యలపై పోరాడుతుంటే కేసులు

నాలుగున్నరేళ్లుగా ప్రజలు అనేక ఇబ్బం దులు పడుతున్నారు. దాడులు, దౌర్జన్యా లకు అంతే లేకుండా ఉంది. కోవిడ్ సమ యంలో ఎమ్మిగనూరులో హాజీరాబీ అనే యువతిని వైసీపీ నేతలు అత్యాచారం చేసి చంపేస్తే కేసు పెట్టలేదు. అమర్నాథ్ గౌడ్ అనే పిల్లాడికి నోట్లో పేపర్లు కుక్కి పెట్రోల్ పోసి చంపితే చర్యలుతీసుకోలేదు. నంద్యా లలో అబ్దుల్ కలాం కుటుంబాన్ని అపనిం దతో వేధిస్తే వేధింపులు తాళలేక కుటుం బం మొత్తం ఆత్మహత్య చేసుకుంటే కేసు లేదు. కర్నూలులోనే ఓ కానిస్టేబుల్‌ను కొట్టి చంపితే కేసు లేదు. గంజాయి స్మగర్లపై కేసులు లేవు.. వైసీపీ నేతలు వేధించినా కేసులు లేవు. కానీ టీడీపీ, జనసేన నేతలు ప్రజల సమస్యలపై పోరాడుతుంటే కేసులు పెడుతున్నారు. ఇతర పార్టీలనూ వేధిస్తున్నా రు. నాపైన ఈప్రభుత్వం వచ్చాక 20 కేసు లు పెట్టారు..హత్యాయత్నం కేసులు కూడా పెట్టారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ వస్తుంటే ఎయిర్ పోర్టు అధికారులకు ఎస్పీ ఫోన్ చేసి విమానానికి అనుమతినిరాకరించారు. పవన్‌వస్తే అలజడితో శాంతిభద్రతలు తలె త్తుతాయని అన్నారు.రోడ్డుమార్గంలో వస్తుం టే సరిహద్దుల్లో యుద్ధవాతావరణం సృష్టిం చారని లోకేష్ దుయ్యబట్టారు.

### వాళ్లు దాడి చేసి మాపై కేసులు

చంద్రబాబు పుంగనూరులో ప్రచారం చేస్తుంటే వైసీపీ కార్యకర్తలు రాళ్లు వేశారు.. దీనిపై పోలీసులు చర్యలు తీసుకోలేదు. దీంతో మా కార్యకర్తలు తిరగబడితే తిరిగి వారిపైనే కేసులు పెట్టి 400 మందిని జైల్లో పెట్టారు.

యువగళం పాదయాత్ర భీమవరంలో శాంతియుతంగా సాగింది..సైకో పోవాలి.. సైకిల్ రావాలి పాటకు వైసీపీ సైకోలు డ్యాన్సులు వేస్తూ మాపై, మహిళలపై రాళ్ల దాడి చేశారు, అయినా వాళ్లపై కేసులు పెట్టలేదు.39మంది యువగళం వాలంటీర్ల పై హత్యాయత్నం కేసులు పెట్టి రాజమండ్రి జైల్లో పెట్టారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### చంద్రబాబు కలిసికట్టుగా పోరాడాలన్నారు

చంద్రబాబును పవన్ చూడగానే ఆవేద న, బాధ వ్యక్తంచేశారు. వచ్చేటప్పుడు హై టెక్ సిటీని చూస్తూ వచ్చానన్నారు. అంత అభివృద్ధి చేసిన వ్యక్తిపై పనికిమాలిన ఆరోపణలు చేసి జైల్లో పెట్టారని పవన్ అన్నారు. కలసికట్టుగా ఈ ప్రభుత్వంపై పోరాడాలని చంద్రబాబు అన్నారు. చంద్ర బాబుకు మందులు అందుతున్నాయో లేదో అధికారులే చెప్పాలి. అందరూ ప్రభుత్వం చేతిలో బాధితులే.మీడియాపైనా దాడి చేస్తు న్నారు. జీవోలు తెచ్చి గొంతు నొక్కుతున్నా రు. రైతులపైనా అట్రాసిటీ కేసులు పెడుతు న్నారు. ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెడు తున్నారు. ఇప్పటికీ మేము పోరాడకపోతే మేము రాజకీయాల్లో ఉండి ఏం ప్రయో జనం? వాళ్లు రాసిన స్క్రిప్ట్ మేము చద వాలా అని లోకేష్ ప్రశ్నించారు.

### చంద్రబాబు భద్రతపై మాకు భయం ఉండదా?

రాష్ట్రంలో హోంమినిస్టర్ ను ఇంటికే పరిమితం చేశారు. డీఎస్పీ, ఎస్పీల బదిలీ లు హోంమంత్రికి తెలీదు. అలాంటామెకు చంద్రబాబు భద్రత గురించి ఏం తెలుస్తుం ది? చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా చేసిన వ్యక్తి.. ఆయనకు క్లాస్-ఏ సదుపాయాలు కల్పించాలి.. కానీ ఇవ్వడం లేదు. గత 42 ఏళ్లుగా చంద్రబాబు రాజకీయాల్లో ఉన్నా రు. కీలకనిర్ణయాలు తీసుకున్నారు. దీంతో కొంత మంది నక్సలైట్లు,స్మగర్లు, గంజాయి స్మగర్లు శత్రువులుగా మారారు.. వారంతా రాజమండ్రి జైల్లోనే ఉన్నారు. మరి చంద్ర బాబుకు భద్రత ఎలా ఉంటుంది? మేము జైలు గేటు దగ్గరకు వెళ్లగానే ఇంటిలిజెన్స్ అధికారి నన్ను, బాలకృష్ణను ఫోటోలు తీశారు. అతను ఎవరని డీఎస్పీ, ఎస్సైని అడిగితే స్పందించలేదు. మా ఎదురుగానే ఫోటోలు తీస్తున్నారంటే ఇక చంద్రబాబు భద్రతపై మాకు భయం ఉండదా? దక్షిణ భారతదేశంలో ఎన్ఎస్జీ భద్రత ఉన్న ఏకైక వ్యక్తి చంద్రబాబు.. ఆయనకు కనీసం వేడి నీళ్లు ఇవ్వడం లేదు. చంద్రబాబు ప్రజల తరపున పోరాడినందుకే నా తల్లిని అవమా నించారు. నన్ను దూషించారు. బ్రాహ్మణి పైనా పోస్టులు పెట్టారు. అడుగడుగునా మాపై తప్పుడు పోస్టులు పెట్టారు. పవన్ పైనా తప్పుడు ప్రచారం చేస్తూ.. కుటుంబా లను రోడ్డుకు లాగుతున్నారు. నాకు అన్న గా, అమ్మకూ పవన్ కళ్యాణ్ ఒక మాట చెప్పారు. శాసనసభ సాక్షిగా వైసీపీ నేతలు మిమ్మల్ని అవమానించినప్పుడు బాధపడ్డాన ని, మళ్లీ మీ మొహంలో నవ్వు కనబడేలా కలసి పనిచేస్తామని అన్నారు. పార్టీలకతీ తంగా మహిళకు అన్యాయంజరిగితే పవన్ స్పందించారు. జగన్ జైలుకెళ్లిన సమయం లో మేము టపాసులు పేల్చలేదు.. జగన్ కుటుంబ సభ్యులను అవమానించలేదు. జగన్ తల్లి విజయలక్ష్మి భారీ తేడాతో విశా ఖలో ఓడిపోయారు. అయినా మేము ఏనాడూ ఎగతాళి చేయలేదు. ఇది ప్రజలు, మహిళలు ఆలోచించాలి.ఏ వర్గానికీ చంద్ర బాబు ద్రోహం చేయలేదు. చంద్రబాబు ఏం ద్రోహం చేశారో వాళ్లు సమాధానం చెప్పాలి. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, శెట్టి బలిజలకు చంద్రబాబు ఏం అన్యాయం చేశారో చెప్పాలి.

బ్యాంక్‌లో పని చేసే ఉద్యోగి తప్పు చేస్తే చైర్మన్‌ను జైల్లో వేస్తారా.. పాలసీని మాత్ర మే చంద్రబాబు ప్రవేశపెట్టారు.

కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి, ఖర్చు చేసింది చంద్ర బాబే.ఎవరేంచేశారో చర్చిద్దామంటే ఒక్కరు కూడా రాలేదు. వైసీపీ ప్యాకప్ అయ్యే టైం వచ్చింది..అందుకే ప్యాకేజీ అంటూ మాట్లా డుతున్నారు. ఎక్కడ ప్యాకేజీ ఇచ్చారో యం త్రాంగం ద్వారా నిరూపించమనండి. మేం భయపడం.. తప్పు చేయలేదు. అనుభవం ఉన్న వ్యక్తి రాష్ట్రానికి సీఎం కావడం అవ సరమని లోకేష్ స్పష్టం చేశారు.



### ఏం తప్పు చేశారని చంద్రబాబు జైల్లో పెట్టారు?

చంద్రబాబు సైబరాబాద్ నిర్మించడంతో లక్షలాది మంది యువత ఉద్యోగాలు చేస్తు న్నారు. అక్కడి భూములు కోట్ల రూపాయ లు పలుకుతున్నాయంటే చంద్రబాబు అభి వృద్ధి చేయడం వల్లే. అక్రమంగా కేసులు పెట్టి చంద్రబాబు నిర్మించిన రాజమండ్రి జైల్లోనే ఆయన్ను కట్టేశారు.ఏం తప్పు చేశా రని చంద్రబాబును అన్యాయంగా జైలులో పెట్టారు? అమరావతి కట్టినందుకా, పోల వరం 72శాతం పూర్తి చేసినందుకా, కియా తెచ్చి 25వేల మందికి ఉద్యోగాలు ఇచ్చి నందుకా, హెచ్.సీఎల్, ఫాక్స్‌కాన్, టీసీ ఎల్, జోహా లాంటి పరిశ్రమలు తెచ్చినం దుకు చంద్రబాబును జైల్లో పెట్టారా? పసుపు కుంకుమ ఇచ్చినందుకా, రూ.200 ఉన్న పెన్షన్ రూ.2 వేలు చేసినందుకా, ప్రజలకు 100 రకాల సంక్షేమ పథకాలు పెట్టినందుకు చంద్రబాబును జైల్లో పెట్టారా అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

### తప్పు చేయలేదు.. భయపడను

ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడా లన్నదే అందరి లక్ష్యం. రేపో, మాపో నన్ను జైలుకు పంపతామని వైసీపీ నేతలు అంటున్నారు.. తప్పు చేయలేదు కాబట్టి నేను భయపడను. నాకు తప్పు చేయాల్సిన అవసరం లేదు. హెరిటేజ్ లో పది శాతం షేర్లు మేము అమ్ముకుంటే రూ.250 కోట్లు వస్తాయి..అలాంటిది మేము తప్పు చేయాల్సిన అవసరం లేదు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు చంద్రబాబుకు అండగా నిలబడతామని చెప్పాయి. అరెస్టును కూడా ఖండించారు. చంద్రబాబును అక్రమంగా లోపల వేశారు కాబట్టే మా నిర్ణయాలు గేటు బయట తీసుకోవాల్సి వచ్చింది. చంద్రబాబును కలసినప్పుడు ప్రజల కోసం పోరాడాలన్న చర్చమాత్రమే వచ్చింది. చంద్రబాబుకే రక్షణ లేకపోతే సామాన్యుడు రోడ్డుపై తిరిగే స్వేచ్ఛ ఉందా..సైకోను శాశ్వతంగా ఇంటికి పంపాలన్న లక్ష్యంతోనే టీడీపీ-జనసేన సివిల్ వార్ ప్రకటించాయి. చంద్రబాబును అరెస్టు చేయడానికి వచ్చిన అధికారుల కాల్ డేటా తీసుకుని విచారణ చేయాలని మాత్రమే కోర్టులో మేం అడిగాం. శాంతియుతంగా హైదరాబాద్ లో ఐటీ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు..విదేశాల్లో ఉన్న తెలుగువారు కూడా చంద్రబాబుకు మద్దతుగా నిలిచారని లోకేష్ చెప్పారు.

## ఇక దెబ్బకు దెబ్బ.. వేటుకు వేటు

### కలిసికట్టుగా రాష్ట్రాన్ని కాపాడుకుంటామన్న బాలకృష్ణ

రాజమహేంద్రవరం: ఇక దెబ్బకు దెబ్బ.. వేటుకు వేటేన ని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు,హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పష్టం చేశారు. రాజమహేంద్ర వరంలో గురువారం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్‌తో కలిసి జైల్లో టీడీపీ అధినేత చంద్రబాబును కలిసిన అనంతరం బాలకృష్ణ విలేకరుల తో మాట్లాడుతూ... ప్రజల్ని తాము కుటుంబంలా భావి స్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. దళితులు, బీసీలు, మహిళలతో పాటు, చివరికివారి కార్యకర్తలపైనే ఈ ప్రభుత్వం దాడులు చేయిస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా.. నియంత ఉన్నారా అనిపిస్తోంది. దెబ్బకు దెబ్బ.. వేటుకు వేటు ఉంటుంది.కేసులకు భయపడాల్సింది వైసీపీ వాళ్లే. పవన్, నేను, లోకేష్ చంద్ర బాబును కలిశాం.. రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని చంద్రబాబు అన్నారు. అడ్డదారిలో మమ్మల్ని నైతికంగా దెబ్బతీయా లని చూశారు. కార్యా చరణపై చర్చించాం. పవన్ కళ్యాణ్ కూడా యుద్ధంలో పాల్గొంటామని చెప్పారు. జగన్‌కు మతిస్థిమితం లేదు.. పాలన గాలికొదిలేశారు. ఇది ప్రజల దౌర్భాగ్యం. స్కిల్ డెవలప్మెంట్ ఫైల్‌లో కనీసం చంద్రబాబు సంతకం కూడా లేకపోయినా జైల్లో పెట్టారు. చంద్రబాబు కేవలం పాలసీ మేకర్.. దానికి ఆయన బాధ్యుడు కాదు. స్కిల్ డెవెలప్మెంట్ ఎండీగా ప్రేమచంద్రారెడ్డే ఉండి నిధులు విడుదల చేయించారు. 2021లో పెట్టిన ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరేలేదు. ప్రజల్లో వ్యతిరేకత రావడం వల్లే ఓడిపోతామన్న భయంతోనే కేసులు పెట్టారు.జగన్ పాలనలో ల్యాండ్, లిక్కర్, శాండ్ మాఫియాలు విజృంభిస్తున్నాయి. రాష్ట్రం ఎటుపోతుందోనన్న ఆందోళన చంద్రబాబులో ఉంది. యువశక్తి నిర్వీర్యమైందని బాలకృష్ణ విమర్శించారు.

చైతన్యరథం

## యుద్ధమే కోరుకుంటే మేము సిద్ధం జగన్‌కు పవన్ సవాల్

**సీఎం ఒక పిరికిపంద.. నాలుగున్నరేళ్లలో ఒక్క ప్రెస్‌మీట్ పెట్టాడా?**



రాజమహేంద్రవరం: ఏపీ సీఎం జగన్‌పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఏపీలో యుద్ధ వాతావరణం క్రియేట్ చేయాలని జగన్ భావిస్తున్నాడని.. నిజంగా జగన్ యుద్ధమే కోరుకుంటే తాము సిద్ధంగా ఉన్నామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మాజీ సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానం, తనను తెలంగాణ బోర్డర్‌లో అడ్డుకున్న విధానం ప్రజా స్వామ్యానికి వ్యతిరేకమని.. పోలీసులను అడ్డం పెట్టుకుని జగన్ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడని పవన్ ఆరోపించారు.అటు గత నాలుగున్నరేళ్లలో జగన్ ఒక్క ప్రెస్‌మీట్ కూడా పెట్టలేదని.. దమ్ముంటే ఒక ప్రెస్‌మీట్ పెట్టాలని సాక్షిమీడియా సహా జర్నలిస్టు మిత్రులు అడగాలని పవన్‌కళ్యాణ్ సూచించారు.ఎంతసేపు చంద్ర బాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, బాలకృష్ణలను ప్రశ్నలు అడగటం కాదని.. సాక్షి యజమానిని కూడా ప్రశ్నించాలని ఎద్దేవా చేశారు.

## ఆత్మీయ ఆలింగనం!



స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును జనసేనాని పవన్ కల్యాణ్, బాలకృష్ణ, నారా లోకేశ్ కలిసిన సంగతి తెలిసిందే. ములాఖత్ ద్వారా వీరు చంద్రబాబును కలిశారు. వీరి సమావేశం 40 నిమిషాల పాటు కొనసాగింది. జైలు వద్ద నారా లోకేశ్‌ను పవన్ కల్యాణ్ ఆత్మీయంగా హత్తుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

## నారా భువనేశ్వరి, బ్రహ్మణిలను పరామర్శించిన పవన్ కల్యాణ్

రాజమహేంద్రవరం: టీడీపీ అధినేత చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి, కోడలు బ్రహ్మణిలను జనసేనాని పవన్ కల్యాణ్ పరామర్శించారు. రాజమండ్రి సెంట్రల్ జైలుకు కొంత దూరంలో చంద్రబాబు కుటుంబం బస చేస్తున్న క్యాంప్‌కు ఆయన వెళ్లారు. వారితో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా వారితో పాటు బాలకృష్ణ, నారా లోకేశ్ కూడా ఉన్నారు. అంతకు ముందు జైల్లో ఉన్న చంద్రబాబును పవన్, బాలయ్య, లోకేశ్ కలిశారు.



## టీడీపీ, జనసేన కలయిక ప్రభంజనం సృష్టిస్తుంది

**- ఎంపీ రఘురామ కృష్ణరాజు**



న్యూఢిల్లీ: టీడీపీ, జనసేన కలయిక ప్రభంజనం సృష్టిస్తుందని, వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసే ముందుకు వెళ్తాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చాలా స్పష్టంగా చెప్పారని వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు అన్నారు. రాజమహేంద్రవరంలో పవన్ చేసిన ప్రకటనపై స్పందించిన రఘురామకృష్ణరాజు గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం తాను ముందే చెప్పానని, పసుపు, ఎరుపు కలిస్తే కషాయం కలర్ వస్తుందన్నారు. జగన్‌కు ఇంకా ఆరు నెలలు మాత్రమే సమయం ఉందని పవన్ చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనికిమాలిన నియంతల బూట్లు నాకుతున్న అధికారులు జైల్‌కు వెళ్ళడం ఖాయమన్నారు. డీజీపీ స్థాయి అధికారి ప్రెస్ మీట్ పెట్టారని.. రఘురామ రెడ్డి అనే అధికారి ఏ విభాగంలో ఉద్యోగం చేస్తున్నారో చెప్పడం లేదని రఘురామ అన్నారు. 73 ఏళ్ల వయస్సు ఉన్న చంద్రబాబుకు ఇల్లు కంటే జైల్లో బాగుందని ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి అంటున్నారని, నాలుగు రోజులు ఆగితే అన్నీ తెలుస్తాయని రఘురామ అన్నారు.

గతంలో తనను కూడా జైల్లో వేసి చంపాలని చూశారని రఘురామ అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ఫైల్ లేదని అంటున్నారని, మరి చంద్రబాబు 13సార్లు సంతకం ఎలా చేశారని చెబుతున్నారని ప్రశ్నించారు. అలాంటప్పుడు జైల్లో వేయాల్సింది అధికారులను కదా?.. చంద్రబాబును ఎలా అరెస్ట్ చేస్తారని నిలదీశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్‌లలో కూడా చేపట్టారన్నారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారన్నారు. ఆర్థికశాఖ విశ్రాంత ఉన్నతాధికారి పీవీ రమేష్ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చాలా క్లియర్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చారన్నారు. ఎన్ని కేసులు పెట్టిన చంద్రబాబుకు ఏమి కాదని, హైకోర్టులో ఆయనకు న్యాయం జరుగుతుందని రఘురామ ఆశాభావం వ్యక్తం చేశారు.

### స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో

## ఏసీబీ కోర్టులో చంద్రబాబు బెయిల్ పిటిషన్

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో..ఆయన తరపు న్యాయవాదులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు.గింజుపల్లి సుబ్బారావు అనే న్యాయవాది ఈ పిటిషన్‌ను దాఖలుచేశారు. ఈ బెయిల్ పిటిషన్‌ను నిశితంగా పరిశీలించిన ఏసీబీ కోర్టు న్యాయమూర్తి.. సీఐడీ వేసిన కస్టడీ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చింది కదా.. అని ప్రశ్నించారు. అయితే.. కస్టడీ పిటిషన్‌కు, బెయిల్ పిటిషన్‌కు ఎలాంటి సంబంధం లేదని న్యాయవాది సుబ్బారావు చెప్పారు. అనంతరం పిటిషన్‌ను అనుమతించిన ఏసీబీ కోర్టు న్యాయమూర్తి సీఐడీకి నోటీసులు ఇచ్చారు. కాగా.. ఇప్పటి వరకూ హౌస్ కస్టడీకోసం, వైసీపీ బనాయించిన ఇతర కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం మాత్రమే ఏసీబీ, హైకోర్టుల్లో బాబు తరఫు న్యాయ వాదులు పిటిషన్లను వేశారు. ఈ క్రమంలో మొదటిసారి బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేయడం, దీనిపై సీఐడీకి న్యాయమూర్తి నోటీసులివ్వడం అంటే కీలక పరిణామమే అని చెప్పుకోవచ్చు.

చంద్రబాబు సాధారణ బెయిల్‌పాటు మధ్యంతర బెయిల్‌కు సంబంధించి కూడా మరో పిటిషన్‌ను న్యాయవాదులు వేశారు. ఈ రెండు పిటిషన్లు కూడా స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసులోనే. ఈ రెండు పిటిషన్లపై శుక్రవారం విచారణకు వచ్చే అవకాశంఉంది. అయితే సాధారణ బెయిల్ రాకపోయినా.. మధ్యంతర బెయిల్ మాత్రం కచ్చితంగా వస్తుందని టీడీపీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. బెయిల్ రావాలని మరోవైపు టీడీపీ కార్యకర్తలు, బాబు వీరాభిమానులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు.



### మొదటి స్క్రీన్ టెస్ట్

21 మే 1947న శోభనాచల స్టూడియోలో ఎల్.వి.ప్రసాద్‌గారికి మొదటి స్క్రీన్ టెస్ట్ ఇచ్చిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి. జనార్ధన్

## సీఐడీ తీరు రాజ్యాంగ విరుద్ధం

### మంత్రివర్గ నిర్ణయాన్ని దర్యాప్తు సంస్థలు తప్పుబట్టలేవు: ఎల్వీ

అమరావతి: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఐడీ దర్యాప్తు తీరు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం ఆక్షేపించారు. ఏదైనా ప్రతిపాదనకు సబంధించి మంత్రివర్గ నిర్ణయాన్ని తప్పుబట్టే అధికారం దర్యాప్తు సంస్థలకు ఉండదని తేల్చిచెప్పారు. అమలు తీరులో ఏదైనా తప్పులు జరిగితే సంబంధిత అధికారిని మాత్రమే బాధ్యుడ్ని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మంత్రి లేదా ముఖ్యమంత్రిని నిందించడం రాజ్యాంగ విరుద్ధమే అవుతుందని పేర్కొన్నారు.









# టీడీపీ, జనసేన కలిసే పోటీ

## స్పష్టం చేసిన పవన్



రాజమహేంద్రవరం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుతో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్లో అరాచక పాలన కొనసాగుతోందని, అందులో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రిమాండుకు పంపించారని విమర్శించారు. ఆయనకు సంఘీభావం ప్రకటించడానికే రాజమహేంద్రవరం వచ్చినట్లు చెప్పారు. చంద్రబాబుతో గతంలో విభేదించి విడిగా పోటీ చేశా. రాజకీయాల్లో జనసేన ఏర్పాటు చేసినప్పుడు కూడా రాష్ట్రం బాగుండాలని, దేశ సమగ్రత బలంగా ఉండాలనుకున్నా. ఆనాడు అడ్డగోలుగా రాష్ట్ర విభజన జరిగిందని చెప్పాను. సగటు మనిషి ఆవేదన గురించి మాట్లాడాను. ఆ రోజు నుంచి నేను తీసుకున్న నిర్ణయాలు చాలా మందికి ఇబ్బందిగా మారాయి అని అన్నారు. జగన్ మద్దతు దారులకు ఇంకా 6 నెలలే సమయం ఉందని, ఎవరినీ వదిలిపెట్టబోమని, ఇసుక దోపిడీ, మైనింగ్, బెల్ట్ షాపులు నిర్వహించిన వారందరినీ బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా జనసేన-టీడీపీ కలిసి పోటీ చేస్తాయని, భాజపా కూడా తమతో కలిసి వస్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. జగన్ గురించి ప్రధానికి తెలియని విషయాలేవీ లేవని అన్నారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలన చూస్తున్నాం. అందులో భాగంగానే మాజీ సీఎం చంద్రబాబుపై అక్రమంగా కేసులు పెట్టి అన్యాయంగా రిమాండ్కు పంపారు. ఈ దుర్మార్గానికి నిరసనగానే నేను చంద్రబాబుకు సంఘీభావాన్ని ప్రకటించా. అప్పుడు నాకు ఒకటి అనిపించింది, గత ఎన్నికల్లో చంద్రబాబుకు, నాకు విధానాల పరంగా భిన్నమైన ఆలోచనలు ఉండబట్టే విడిగా పోటీ చేశాం. చంద్రబాబు అనుభవాన్ని, శక్తి, సామర్థ్యాలను నేను ఎప్పుడూ తక్కువ చేయలేదు. చంద్రబాబు వ్యక్తిగతాన్ని నేను ఏనాడూ విమర్శించ లేదని పవన్ స్పష్టం చేశారు.

### అందుకే లోకేశ్, బాలకృష్ణ పక్కన నిల్చున్నా

వైసీపీ పాలన భరించలేకే వైసీపీ వ్యతిరేక ఓటును చీలనివ్వనని 2021 చెప్పా. వైసీపీ పరిపాలన సరిగా చేస్తే నేను లోకేష్, బాలకృష్ణ మధ్య ఇలా నిలబడాల్సిన పనిలేదు,నేను ఇలానిలబడేలా పరిస్థితులను వైసీపీనే తీసుకువచ్చింది. వివేకా హత్య జరిగితే అన్ని వేళ్లా సీఎం ఇంటివైపే చూపించాయి.. కానీ ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేదు. వైసీపీ నేతలు హత్యలు,అరాచకం చేస్తుంటే కేసులు పెట్టడం లేదు. ముంద్రా పోర్టులో రూ.21వేల కోట్ల విలువైన 3 వేల కేజీల హెరాయిన్ దొరికితే దాని మూలాలు విజయవాడలోని ఆషీ ట్రేడింగ్ కంపెనీలో ఉన్నాయని తేలితే ఒక్కర్నికూడా పట్టుకోలేదు.ఆ కేసును మీడియా ఎందుకు బయటకు తీసుకురావడం లేదు? అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్రం నాశనమై, అరాచకం ప్రబలతుంది. వైసీపీ వాళ్లు బూతులు తిడితే విశాఖలో మావాళ్లు బయటకు వచ్చి నిరసన తెలిపారు. దీనికి మావాళ్లపై హత్యాయత్నం కేసులు పెట్టారు. సీఎం జగన్ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఇవాళ లోకేశ్, బాలకృష్ణ పక్కన నిల్చున్నానని అన్నారు. రేపటి నుండే జనసేన-టీడీపీ ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్తాయి. లోకేష్, బాలకృష్ణ కూడావారి కమిటీలను ఏర్పాటు చేస్తారు. పోటీ చేసే అంశాన్ని కేంద్రానికి కూడాతెలియజేస్తాం. ప్రస్తుతం ఐక్యంగా ఏంచేయాలో ఆలోచిస్తాం.. ఏవిధంగా పోటీ చేయాలో త్వరలో నిర్ణయిస్తాం. మేము ప్రజల కోసమే కలుస్తున్నామని పవన్ స్పష్టం చేశారు.

### అందుకే మోదీకి మద్దతిచ్చా

నేను 2014లో నరేంద్రమోదీకి మద్దతు తెలిపిన సమయంలో ఆయన సొంత పార్టీ వ్యక్తులే ఆయన ప్రధాని కాకూడదని అనుకున్నారు. ఈ రోజున నేను నా మనసును ఆవిష్కరిస్తున్నా. దక్షిణ భారతంలో నేను మొదటగా మోదీకి మద్దతు తెలిపా. దేశానికి బలమైన నాయకుడు కావాలి..అందుకే మోదీకి మద్దతు తెలిపా. మా నాన్న అస్థికలు గంగానదిలో కలిపే సమయంలో ముంబైలో బాంబు దాడి జరిగింది. తర్వాత పార్లమెంట్ పైనా దాడి జరిగింది. అందుకే బలమైన నాయకుడు మోదీ అనుకుని మద్దతు తెలిపాను. నేను మోదీకి మద్దతు తెలిపితే నన్ను కొందరు తిట్టారు. అనాటి నుండి ఈనాటి వరకూ మోదీ పిలిస్తేనే ఆయన వద్దకు వెళ్లాను. దేశ సమగ్రత, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడా. అనాడు టీడీపీకి మద్దతు తెలపడానికి కూడా కారణం ఏపీ విభజన కష్టాల్లో ఉంది. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందనుకున్నా. విడిపోయిన ఆంధ్రప్రదేశ్ కు న్యాయం జరగాలని 2014లో భాజపా, టీడీపీతో కలిసి పోటీ చేశాం. ఆంధ్రప్రదేశ్కు చాలా అనుభవం ఉన్న నాయకుడు కావాలని భావించా.గతంలో చంద్రబాబు విజన్ 2020 గురించి మాట్లాడినప్పుడు ఎవరికీ అర్థం కాలేదు. దాని వల్ల ఇవాళ మాదాపూర్ వంటి ఐటీ ప్రాంతాల్లో లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని పవన్ అన్నారు.

### ముమ్మాటికీ రాజకీయ కక్షసాధింపే

రూ.300కోట్ల స్కామ్ పేరు చెప్పి మాజీ సీఎంకు అవినీతి అంటగడుతున్నారు. గుజరాత్లో ఇదే విధమైన పని చేసిన కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారు. అది సాఫ్ట్వేర్ సప్లయ్ చేస్తుంది. ఏదైనా తప్పు జరిగితే అందుకు సంబంధించిన వ్యక్తులను విచారించాలి. అలాంటిది సైబరాబాద్ వంటి సిటీని నిర్మించిన వ్యక్తిని ఇలాంటి కేసులో ఇరికించడం బాధాకరం. ఈడీ విచారించాల్సిన ఇలాంటి కేసులను రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోకి తీసుకుంది. ఇలా చేయడం రాష్ట్రానికి మంచిది కాదు. పోనీ అభియోగాలు మోపిన వ్యక్తి ఏమైనా మహానుభావుడా. వాజ్పాయా? లాల్ బహదూర్ శాస్త్రినా? పలు ఈడీ కేసులను ఎదుర్కొంటున్నాడు. దేశం విడిచి వెళ్లాలంటే కోర్టుల అనుమతి తీసుకుంటున్నాడు. రాజ్యాంగ ఉల్లంఘనలు చేసే వ్యక్తి. అందరినీ భయభ్రాంతులకు గురిచేసే వ్యక్తి అని పవన్ మండిపడ్డారు. ఒక బ్యాంకులో కిందస్థాయి వ్యక్తి చేసిన తప్పుకు బ్యాంక్చైర్మన్ను కారణం చేస్తామా.? ఇలా అకారణంగా అరెస్టులుచేస్తే ఏ సీఎం కూడా ఫైళ్లపై సంతకాలు చేయరు, గతంలో కొన్ని రాష్ట్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ పాలసీ అమలు చేశారు, మన రాష్ట్రంలోనూ అ ప్రాతిపదికనే అమలు చేశారు. తప్పులు జరిగితే సంబంధిత వ్యక్తులను విచారించాలి. వేల కోట్ల రూపాయల ఆదాయంవచ్చే సైబర్బాద్ నిర్మించిన వ్యక్తిపై రూ.371 కోట్లతో అక్రమాలు జరిగాయని అభియోగం మోపి జైల్లో పెట్టడం సమంజ సం కాదు.అక్రమాలు జరిగితే ఈడీ కదా విచారించాలి. ప్రభుత్వం ఇలా ఎందుకు చేస్తోంది? స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు సంతకం ఫైల్పై ఉందా... రుజువు చేశారా? అధికారులను ఎందుకు బాధ్యులను చేయలేదు.. ఇది ముమ్మాటికీ రాజకీయకక్షసాధింపే. చంద్రబాబు అరెస్టును సంపూర్ణంగా ఖండిస్తున్నా. ఈ ములాఖత్ ఏపీకి చాలా అవసరమని పవన్ స్పష్టం చేశారు.

### అడ్డగోలు దోపిడీ

గతంలో డేటా చౌర్యం జరుగుతోందని వాపోయిన వ్యక్తి ఇవాళ వాలంటీరు వ్యవస్థను అడ్డం పెట్టుకుని అదే పని చేస్తున్నాడు. జగన్ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. వలంటీర్ల ద్వారా డేటా చోరీ చేస్తున్నాడంటే అది రాజ్యాంగ ఉల్లంఘనే. రాష్ట్రంలో ఉపాధి కల్పన, అభివృద్ధి ఉందా? సీపీఎస్ రద్దు, మద్యాన్ని నిషేధించాడా? 2.3 లక్షల ఉద్యోగాలిస్తానని ఎన్నికల ముందు చెప్పాడు.. ఇచ్చాడా.? ఏ హామీ నిలబెట్టుకోని వ్యక్తి ఇప్పుడు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు.మద్యంలో 3వ వంతు లాభం వారికే వెళ్తోంది. అడ్డగోలు హామీలిచ్చి వేటినీ అమలు చేయలేదు. అడ్డగోలు దోపిడీ మాత్రమే చేస్తున్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి ప్రశ్నించడానికే వీలులేకుండా పోయింది.ఎవరైనా ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్నారు. నాలాంటి వ్యక్తులను ఏపీ సరిహద్దుల్లో ఆపేస్తున్నారు. అలా ఆపే హక్కు ఎవరికీ లేదు. శాంతిభద్రతల గురించిఎవరూ ప్రశ్నించకూడదా? ప్రజలకు సంబంధించి అందరితో విభేదిస్తా..నన్ను రాష్ట్ర సరిహద్దుల్లో ఆపేశారు, రోడ్ల మీద తిరగకూడదా? ఇంట్లో కూర్చోవాలని కండీషన్లు పెడుతున్నారు. అధికారులు కూడా ఆలోచించుకోవాలి. చంద్రబాబు భద్రత విషయాన్ని ప్రధాని మోదీ,కేంద్ర మంత్రి అమిత్ దృష్టికి తీసుకెళ్తా అని పవన్ కల్యాణ్ అన్నారు.

### సీట్ల విషయం తర్వాత మాట్లాడతా

సీట్ల పంపకాల గురించి తర్వాత మాట్లాడతానని పవన్ తెలిపారు. జనసేన,తెదేపా శ్రేణులకు ఎన్నికలకు సిద్ధం చేస్తామన్నారు. జనసేన ఒంటరిగా పోటీ చేయమని చెప్పడానికి వైకాపా నేతలకు ఏ హక్కు ఉంది. వైసీపీని ఎలా నడపాలో మేము చెబుతున్నామా.. వారి మాటలు లోపల పెట్టుకోవాలి.ఎన్నిసీట్లలో పోటీ చేయాలో వాళ్లు మాకు చెప్పాలా? చంద్రబాబుకు జైల్లో భద్రత చాలా కీలకం.. నాకు ఎలాగో భద్రత లేదు... నేను అడగను. గతంలో చంద్రబాబు చాలా సమస్యలు ఎదుర్కొన్న వ్యక్తి..అందుకే ఆయనకు భద్రత కావాలి. ఏపీ తాలూకా అనిశ్చితి ఏర్పడితే దేశంపై ప్రభావం చూపు తుంది. దీన్ని మోదీ, అమిత్ షా దృష్టికి తీసుకెళ్తా. చంద్రబాబు అరెస్టుపై బీజేపీ కుట్ర ఉందన్న అంశంపై నేను నమ్మడం లేదు. ప్రతి అంశానికీ బీజేపీ పెద్దలు స్పందించాలనడం కరెక్టు కూడా కాదు. వైసీపీ వాళ్లు జంతువులు కాబట్టి సింగిల్గా రమ్మనండి...మేము మనుషులం కాబట్టి కలిసే వెళ్తాం. జగన్ను పులి వెం దుల కాదని, అమలాపురంలో పోటీ చేయమని నేను చెబుతున్నానా? చంద్రబాబు అరెస్టు అయ్యారని తెలిసి వైకాపా నేతలు సంబరాలు చేసుకున్నారు. ఒకరి చావు, అరెస్టు గురించి సంబరాలు చేసుకోవడం మంచి పద్ధతి కాదు. రాజశేఖర్రెడ్డి చనిపోయిన విషయం నాకు తెలియగానే చాలా బాధపడ్డాను అని పవన్ అన్నారు.

### చద్రబాబుకు నా సంపూర్ణ మద్దతు

జగన్ గురించి మోడీకి తెలియంది కాదు.. ఆయన కున్న యంత్రాంగం ద్వారా అన్నీ తెలుసు. అందుకే వీటినిచెప్పడానికి నేను మోడీ టైంవేస్ట్ చేయను. రాష్ట్రంలో జరిగే పరిస్థితులన్నీ మోడీకి తెలుసు. 151సీట్లతో వైసీపీని ప్రజలు గెలిపించారు. జగనే కనుక అద్భుతంగా పాలిస్తే హాట్సాఫ్ చెప్పేవాన్ని.. కానీ ఆయన ప్రజా కాంక్షకు విరుద్ధంగా పాలిస్తున్నాడు. మాకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఉంటుంది.

చంద్రబాబు ఆరోగ్యం గురించి అడిగాను.. మీకు ఈపరిస్థితి రావడం నాకు బాధగా ఉందన్నాను. వ్యక్తిగతంగా నాకు మీతో నాకు ఏమీలేదని చంద్రబాబుతోనే నేరుగా చెప్పాను. అధికారులను కూడా చంద్రబాబు ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నా. చంద్రబాబుకు నాసంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పా. కోట్లాది రూపాయల ఆదాయం తీసుకొచ్చే సైబర్ సిటీ నిర్మించిన వ్యక్తికి ఈదుస్థితి ఏంటా అని అనిపించిందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు.

### ఏ ఒక్కరినీ వదలం.. అధికారులు కూడా ఆలోచించుకోవాలి

ఇవాళ చంద్రబాబుకు జరిగిందని కాదు, రేపు అందరికీ ఇలా జరిగే అవకాశం ఉంది.విశాఖలో నిరసన తెలిపినందుకే జనసేన నేతలపై కేసులు నమోదు చేశారు. చంద్రబాబు అరెస్టును సంపూర్ణంగా ఖండిస్తున్నా. వైకాపా దౌర్జన్యాన్ని అడ్డుకోవాలంటే విడివిడిగా పోటీ చేస్తే కుదరదు. అలా అయితే ఈ అరాచకాలు దశా బ్దాలు కొనసాగుతాయి.అందుకే ఈ రోజు నిర్ణయం తీసుకున్నా. జనసేన-టీడీపీ కలిసి వెళ్తాయి. ఇది మా భవిష్యత్ కోసం కాదు.. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం తీసుకున్న నిర్ణయం. బిల్ గేట్స్, బిల్ క్లింటన్ లాంటి వ్యక్తులను రాష్ట్రానికి తీసుకొచ్చి చంద్రబాబు అభివృద్ధి చేశారు.చంద్రబాబు నేరస్థుడు కాదు.. జగనే ఆర్థిక నేరగాడు. కోనసీమకు నేను వెళితే 2వేల మంది క్రిమినల్స్ను పంపించాడు. వైసీపీకి మద్ధతుగా ఉండే క్రిమినల్స్ను కూడా హెచ్చరిస్తున్నా.. మా గుంపులో దూరి అరాచకం చేస్తే నాజీ ఆర్మీని యూదులు వెంటబడి ఏ విధంగా బోనులోకి లాక్కొచ్చారో... వైసీపీ అరాచకాలకు మద్దుతు తెలిపే వారిని కూడా అలాగే లాక్కొస్తాం. రాయి వేసేటప్పుడు మీరు ఆలోచించండి.. ఏ ఒక్కరినీ వదలం. ఏపీ భవిష్యత్ బాగుండాలనేదే నా ఆకాంక్ష. వైసీపీ పాలనతో విసిగిపోయాం. రాజకీయాల్లో పట్టు విడుపు ఉంటుంది.. రాజశేఖర్రెడ్డికి అది ఉంది. ఇప్పుడు చంద్రబాబుకు వర్తించిందే డీజీపీ, ఇతరులకు కూడా ఉంటుంది. ఇది అధికారులందరూ గుర్తుంచు కోవాలి. 20ఏళ్ల క్రితం జరిగిన అక్రమాలను కూడా తిరగదోడవచ్చు. జగన్ సొంత చెల్లి, తల్లిని బయటకు పంపాడు. బాబాయ్ని చంపిన వ్యక్తిని వెనకేసొచ్చాడు. జగన్ను అధికారులు నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారిఈదినట్లే ఉంటుంది. అడ్డగోలుగా పోలీసులు వ్యవహరిస్తే మేము కూడా మాట్లాడాల్సి వస్తుంది.పోలీసులు బానిసత్వంతో ఉంటే ఇక ఎవరూ ఏమీచేయలేరు.. ప్రజలే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారు. జగన్.. నీకు ఇక 6 నెలలే. జగన్ మద్ధతుదారులు కూడా ఆలోచించుకోవాలి. నన్ను, చంద్రబాబును ఎంత ఆపినా మీకు ఇక 6నెలలే సమయం. మీకుయుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం... సివిల్ వార్ తప్పదు. జగన్ను నమ్ముకున్న వైసీపీ నేతలు ఆలోచించుకోవాలి..మీమద్దతు జగన్కు ఇవ్వాలా వద్దా ఆలోచించుకోవాలి. ఏ ఒక్కరినీ వదలం.. ఇసుక, మైనింగ్, బెల్ట్ షాపులతో సహా బయటకు తీసుకొస్తాం.మాజీ సీఎంను రిమాండ్లో పెట్టినప్పుడు మిమ్మల్ని మేము ఎందుకుపెట్టం? వచ్చేఎన్నికల్లో జనసేన, టీడీపీ కలసిపోటీ చేస్తున్నాయి.. మాతో బీజేపీ కలిసి వస్తుందని ఆశిస్తున్నామని పవన్ అన్నారు.

# జైలు భద్రమేనా?




- సెలవుపై వెళుతున్న జైలు సూపరింటెండెంట్
- ఆయన్ను మారుస్తారని ముందు నుంచీ అనుమానిస్తున్న టీడీపీ నేతలు
- మావోయిస్టులు, కరుడుగట్టిన నేరగాళ్ల మధ్య చంద్రబాబు
- ఆయన భద్రతపై సర్వత్రా ఆందోళన

రాజమహేంద్రవరం: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టయి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి భద్రతపై సర్వత్రా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదే విషయమై అయన తరఫు న్యాయవాదులు నివేదించి ఆయనకు హౌస్ రిమాండ్ విధించాలని అభ్యర్థించినప్పటికీ ఏసీబీ కోర్టు అందుకు తిరస్కరిస్తూ ఆయనను రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి పంపిస్తూ రిమాండ్ విధించింది. మావోయిస్టు హిట్‌లిస్ట్‌లో ఉన్న అయనకు కేంద్రం జెడ్‌ప్లస్ భద్రత కల్పించింది. నిత్యం ఎన్‌ఎస్‌జీ కమాండోల భద్రతలోఉండే ఆయనను ప్రస్తుతం మావోయిస్టులు,వాళ్ల సానుభూతి పరులున్న రాజమహేంద్రవరం కేంద్రకారాగారంలో ఉంచారు. ఇలా ఉంటే రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ శుక్రవారం నుంచి సెలవుపెట్టారు. తన భార్య అనారోగ్యం కారణంగా సెలవు పెడుతున్నట్టు సూపరింటెండెంట్ వెల్లడించారు. జైలు క్వార్టర్స్‌నుంచి రాహుల్ భార్యను అంబులెన్స్‌లో రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేట్ అసుపత్రికి తరలించారు. కోస్తాంధ్ర జైళ్లశాఖ డీఐజీ రవికిరణ్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు.

మరో వైపు తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్నారు. అయన భద్రతపై కుటుంబ సభ్యులతో పాటు తెదేపా శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ సెలవుపై వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

జైలు సూపరింటెండెంట్‌ను మారుస్తారని గత కొన్ని రోజులుగా తెదేపా నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ కరడుగట్టిన నేరగాళ్లు, హంతకులు, ఆయుధాల వినియోగంలో ఆరితేరినవారు, సుపారీ గ్యాంగులు,రౌడీషీటర్లు, తీవ్రహింసాత్మక నేరాలకు పాల్పడినవారు, గంజాయి స్మగ్లర్లు ఉన్నారు. అలాంటిచోట చంద్రబాబును ఉంచటం ఎంతవరకూ క్షేమమనే వాదన వినిపిస్తోంది. గతంలో ఏ మావోయిస్టుల వల్ల ఆయన ప్రాణాలకు ముప్పు ఉందని భావించి ఎన్‌ఎస్‌జీ కమాండోల భద్రత కల్పించారో, అదే మావోయిస్టులున్న చోట ఇప్పుడు ఎన్‌ఎస్‌జీ భద్రత లేకుండా ఉంచటంపై సర్వత్రా ఆందోళన నెలకొంది.

కారాగారంలో ఆయనకు కేటాయించిన బ్యారెక్స్‌లో తప్ప బయట తిరగొద్దని చంద్రబాబుకు జైలు అధికారులే సూచించినట్లు సమాచారం. దీన్నిబట్టే అయన భద్రత ఎంతటి ప్రమాదకర పరిస్థితుల్లో ఉందో అర్థమవుతోంది. జైలుకు పంపటంతో అక్కడ ఎన్‌ఎస్‌జీ కమాండోల భద్రతలేకుండా పోయింది.కేవలం నలుగురైదుగురు జైలు సిబ్బంది

షిఫ్టుల వారీగా కర్రలతో కాపలా ఉంటున్నారు. ఎన్‌ఎస్‌జీ కమాండోల రక్షణ వలయంలో ఉన్న ఆయన్ను ఆ భద్రత నుంచి తప్పించేందుకే అక్రమ కేసులో ఇరికించి జైలుకు పంపించారని, దీని వెనుక అయన్ను అంతమొందించాలనే కుట్ర ఉండొచ్చని టీడీపీ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. చంద్రబాబుపై గతంలో అలిపిరి వద్ద మావోయిస్టులు బాంబు దాడికి పాల్పడ్డారు. తర్వాత కేంద్ర హోంశాఖ అయనకు జడ్‌ప్లస్ భద్రతనిచ్చి...ఎన్ఎస్‌జీ కమాండోలతో రక్షణ కల్పిస్తోంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎప్పటికప్పుడు ఆయనకున్న ముప్పును సమీక్షిస్తూ ఆ భద్రతను కొనసాగిస్తోంది.

### ప్రాణహాని ముప్పున్నా భద్రతేది?

రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అందరూ లాకప్ బయటే ఉంటారు. వారిలో కరడుగట్టిన నేరగాళ్లు, అయుధాలు వినియోగించినవారు, ఇలా అనేక మంది ఉంటారు. లాకప్ బయట తిరుగుతున్నప్పుడు వీరిలో ఎవరైనా చంద్రబాబుకు ప్రాణహాని తలపెట్టాలని భావించి దూసుకెళ్తే వారిని కేవలం కర్రలతో నియంత్రించటం సాధ్యపడుతుందా? కారాగారంలో సిబ్బంది కొరతతో కొంతమంది ఖైదీలనే సిబ్బందిగా వినియోగిస్తూ వారితో పనులు చేయిస్తుంటారు. అలా పనుల కోసం వెళ్లినవారి వల్ల ముప్పు

### వాటిల్లదని నమ్మకమేంటి?

అంతా వారే... రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం అధికార పెద్దల కనుసన్నల్లో ఉందని మాజీ హోం మంత్రి చినరాజప్ప వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి పూర్తిగా అనుకూలంగా ఉన్న కొందరు అధికారులను ఇక్కడ విధులకు నియమించారని.. వారి పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు ఇక్కడి సమాచారాన్ని పెద్దలకు చేరవేస్తున్నారనే ప్రచారంసాగుతోంది.చంద్రబాబు ఉన్న స్నేహబ్లాక్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గదిలోనూ ఏర్పాటుచేశారని, దాంతో చంద్రబాబు అభ్యంతరంవ్యక్తం చేశారని తెలిసింది.

### జైళ్ల శాఖ డీఐజీ తనిఖీ

జైలులో చంద్రబాబుకు భద్రత, సౌకర్యాల కల్పనపై సందేహాలు వినిపిస్తున్న నేపథ్యంలో కోస్తా అంధ్ర జైళ్లశాఖ డీఐజీ రవి కిరణ్ తనిఖీలుచేశారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన అంశాలపై అయన ఎలాంటి ప్రకటన వెలువరించలేదు. ఇవి సాధారణ తనిఖీలేనని జైలుఅధికారులు చెబుతున్నారు

## జగన్, భారతీరెడ్డిలకు కోర్టు నోటీసులు



అమరావతి: సీఎం జగన్, అయన సతీమణి, సాక్షి ఎండీ భారతీరెడ్డిలకు కోర్టు నుంచి నోటీసులు అందాయి.ప్రభుత్వ పథకాల సమాచారంతోపాటు జనం ఎక్కువగా చదివే పత్రికను కొనాలని గతంలో ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇందు కోసం వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి ఒక్కొక్కరికి నెలకు రూ. 200చొప్పున మంజూరుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దొడ్డిదారిన ఈ జీవో ఇచ్చి పరోక్షంగా సాక్షి పేపరు సర్క్యులేషన్‌ను పెంచడంపై ఉషోదయా పబ్లికేషన్స్ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్‌చేసింది. ఏపీ హైకోర్టులో కాకుండా ఢిల్లీ హైకోర్టులో విచారణ చేపట్టాలని సుప్రీం కోర్టు అదేశాలు జారీచేసింది. ఈ కేసులో భాగంగా నోటీసులను స్థానిక మంగళగిరి కోర్టు ద్వారా ఢిల్లీ హైకోర్టు జారీ చేయించింది. నోటీసులు తీసుకుని సీఎం క్యాంపుకార్యాలయానికి గురువారం కోర్టు సిబ్బంది వచ్చినట్టు తెలుస్తోంది. జగన్ దంపతులకు నోటీసులు అందజేసినట్టు సమచారం.

## వైసీపీ తన గోతిలో తానే పడుతుంది..

### బాబుకు మైలేజ్ పెరిగింది: బండి సంజయ్



హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేయడంపై తెలంగాణ బీజేపీ నేత బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఎఫ్‌ఐఆర్‌లో పేరు లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. ఏదైనా ఉంటే రాజకీయంగా కొట్లాడాలే తప్ప, ఇలాంటి కక్ష సాధింపులకు పాల్పడకూడదని విమర్శించారు. చంద్రబాబును టార్గెట్ చేసే అరెస్ట్ చేశారని దుయ్యబట్టారు. మాజీ సీఎం అరెస్ట్ విషయంలో కనీస రూల్స్ కూడా పాటించలేదని మండిపడ్డారు. వైసీపీ నేతలకు ఒక దరిద్రపు అలవాటు ఉందని... ఇలా నిజాలు మాట్లాడితే తనను కూడా చంద్రబాబు ఏజెంట్ లేదా పవన్ కల్యాణ్ ఏజెంట్ అంటారని సంజయ్ దుయ్యబట్టారు. వైసీపీ వాళ్లే సుద్దపూసలు అన్నట్టు మాట్లాడతారని ఎద్దేవాచేశారు. వైసీపీ నేతలు నీతిమంతులా? అని ప్రశ్నించారు. చంద్రబాబు పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని...కక్షపూరితంగా అరెస్ట్ చేశారనే విషయం స్పష్టంగా అర్థమవుతోందని చెప్పారు. చంద్రబాబు అరెస్ట్ వైసీపీకి చాలా మైనస్ అని... వాళ్లు తవ్వుకున్న గోతిలో వాళ్లే పడతారని అన్నారు. ఇప్పుడు చంద్రబాబుకు భారీగా మైలేజ్ పెరిగిందని... ఎక్కడకు పోయినా వైసీపీ ప్రభుత్వం తప్పు చేసిందని అంటున్నారని సంజయ్ చెప్పారు. ఇలాంటి అరెస్ట్ తప్పని అందరూ అంటున్నారని తెలిపారు. తప్పుచేసిన వాళ్లను అరెస్ట్ చేయాల్సిందేనని, శిక్ష పడాల్సిందేనని,అయితే చంద్రబాబును కక్ష పూరితంగా అరెస్ట్ చేసినట్టు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. ప్రజల్లో వ్యతిరేకత వస్తోందని, ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తోందని... పార్టీలు, రాజకీయాలకు సంబంధంలేని వ్యక్తులు కూడా దీనిపై స్పందిస్తున్నారని చెప్పారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అన్ని రాజకీయ పార్టీలు చంద్రబాబు అరెస్టను ఖండిస్తున్నాయని తెలిపారు.

రాజకీయ పార్టీలు, ప్రజలు తప్పు అంటున్నప్పుడు... వైసీపీ ప్రభుత్వం తప్పును గ్రహించి, దాన్ని సరిదిద్దుకుంటే వాళ్లకే మైలేజ్ వస్తుందని సూచించారు. చంద్రబాబును జైల్లోనే ఉంచుతాం, బయటకు రానీయం అని అంటే... ప్రజలు హర్షించరని, ఎందుకు బయటకు రానీయరని ఎన్నికల సమయంలో ప్రశ్నిస్తారని చెప్పారు.

## గులాబీ పార్టీలో గుబులు

- చంద్రబాబుకు మద్దతుగా జరుగుతున్న నిరసనలపై కలవరం
- వేలాదిగా రోడ్లపైకి ఐటీ ఉద్యోగులు, టీడీపీ అభిమానులు
- తమకు రాజకీయంగా నష్టం కలిగిస్తోందేమోనని ఆందోళన



హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి అక్రమ అరెస్ట్‌పై హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులు వేలాది గా రోడ్లపైకి రావటం తెలంగాణలో అధికార బీఆర్ఎస్‌లో గుబులు రేపింది. చంద్రబాబుకు సంఘీభావం ప్రకటిస్తూ గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మాదాపూర్, తదితర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం వేలాదిమంది ఐటీ ఉద్యోగులు నిరసన ప్రదర్శనలు చేశారు. ఇన్నాళ్లూ తెలంగాణలో తెలుగుదేశంపార్టీ కనుమరుగైందని.. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆ పార్టీకి ఇక క్యాడర్ లేదని భావి స్తున్న కేసీఆర్ పార్టీకి షాక్ తగిలింది. ఏపీలో చంద్ర బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌నగరంలోని పలు ప్రాంతాల్లో టీడీపీ అభిమానులు, ఐటీ ఉద్యోగులు భారీ ఎత్తున నిరసనలకు దిగారు.గచ్చిబౌలి, కూకట్‌పల్లి,సైబరాబాద్‌వంటి ప్రాంతాల్లో టీడీపీ కార్యకర్తలు వేలాదిగా రోడ్ల పైకి వచ్చి ఐయామ్ విత్ సీబీఎన్ అనే ప్లకార్డులను ప్రదర్శించారు. దీంతో టీడీపీ క్యాడర్, చంద్రబాబు అభిమానులు చెక్కుచెదరలేదని.. కేవలం నాయకులు మాత్రమేపార్టీని వీడారని మరోసారి స్పష్టమైంది. వారంతా సంఘటితమైతే కచ్చితంగా పెద్ద ఓటు బ్యాంకుగా మారుతుందనటంలో సందేహం లేదు.ఇన్నాళ్లూ వీరిని తన ఓటు బ్యాంకుగానే భావిస్తున్నందున, ఈ పరిణామంతో కచ్చితంగా గులాబీపార్టీ నేతలకు గుండెల్లో ముల్లు గుచ్చుకునే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇన్నాళ్లూ సెటిలర్ల ఓట్లు, వాళ్ల మద్దతు తమకే అని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలకు ఇది ఊహించని షాక్ అని చర్చించుకుంటున్నారు.

తొలుత సైబరాబాద్ పరిధిలోని విప్రో సర్కిల్ వద్ద ఐటీ ఉద్యోగులు భారీస్థాయిలో ప్రదర్శన చేపట్టి ఏపీలో జగన్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో వైపు ఆంధ్ర ప్రదేశ్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీలో గాంధీ విగ్రహం వద్ద ఐటీ ఉద్యోగులు, టీడీపీ కార్యకర్తలు భారీ ఆందోళన చేపట్టారు. సుమారు రెండు గంటలపాటు కేపీహెచ్‌బీలో జాతీయ రహదారిపై జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అటు వివేకానంద నగర్ కాలనీ వద్ద సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. మరోవైపు వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ నేతలు నల్లజెండాలు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ ప్రదర్శించారు. చందానగర్ జీహెచ్ఎంసీ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహంవద్ద కూడా టీడీపీ నేతలు భారీగా నిరసనర్యాలీ చేపట్టారు. ఈ పరిణామాలతో గులాబీ పార్టీ నేతలు ఆందోళనలో పడ్డట్టు తెలుస్తోంది. సెటిలర్లు,ప్రధానంగా ఒక సామాజికవర్గం మద్దతు తమకే అని ధీమాగా ఉన్న బీఆర్ఎస్ నేతలు నష్ట నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై యోచిస్తున్నట్లు సమాచారం.

మరోవైపు టీడీపీ అభిమానుల ధర్నాలను తెలంగాణలోని బీఆర్ఎస్ పార్టీ అభిమా నులు పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేశారు. పక్క రాష్ట్రాల్లో పెయిడ్ ఆర్టిస్టులకు ఇక్కడేం పని అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పోస్ట్ చేశారు. టీడీపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జి వీడియోలను పోస్ట్ చేస్తూ ఎద్దేవాచేశారు. అంతే కాకుండా విప్రో సర్కిల్‌వద్ద నిరసనలకు వచ్చిన కార్యకర్తలకు ఒక్కొక్కరికి రూ. 5000 విలువ చేసే స్విగ్గీ కంపెనీ కూపన్ ఇస్తున్నారంటూ విషప్రచారం చేశారు. వైసీపీ కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ కార్యకర్తలు ఇలాంటి ఆరోపణలు చేశారు.దీంతో ఇలాంటి వాళ్లకు టీడీపీ అభిమానులు కూడా భారీగా కౌంటర్లు ఇచ్చారు. అయినా నిరసన తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి 5000 కూపన్ అంటే ఎంత మొత్తమో తెలుసా.. అంటూ కామెంట్లు చేయడం హాట్ టాపిక్‌గా మారింది.

## జగన్ కళ్లల్లో ఆనందం కోసం..

# సంజయ్, పొన్నవోలు విన్యాసాలు: ధూళిపాళ్ల

- చంద్రబాబు పేరు చెబితే భారీ మొత్తం ఇస్తామంటూ నిందితులకు గతంలో విజయసాయి ప్రలోభాలు
- సీఐడీ చీఫ్ సంజయ్, ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి తోచింది చెప్పి, వాస్తవాలు తొక్కిపెట్టారు
- ఉత్తుత్తి మాటలు కాకుండా ఎక్కడినుంచి ఎవరి ద్వారా చంద్రబాబుకి డబ్బులు వచ్చాయో బయటపెట్టాలి
- చెప్పినదాంట్లో ఒక్కటీ నిజంలేదు..హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడటం కూడా రాజకీయమే
- రూ.371కోట్లలో రూ.70కోట్లు సీమెన్స్ గ్లోబల్ సంస్థకు వెళ్లాయని సీఐడీయే చెబుతోంది
- ఈ కేసులో గతంలో ఈడీ అదుపులోకి తీసుకున్న వారందరికీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది
- ఎక్కడా మనీ ట్రయల్ జరిగినట్టు ఆధారాలు చూపలేకపోయారని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది
- ఈడీ ఒక్కసారి కేసు చేపట్టాక ఒకటి విచారించి.. మరోటి వదిలేస్తుందా?
- అప్పుడు లేని చంద్రబాబు పేరు ఇప్పుడు సీఐడీ విచారణలో చేర్చడం కుట్రకాదా?
- గతంలో 30 మందిని విచారించినా కనిపించని అవినీతి, ఇప్పుడు చంద్రబాబుని విచారిస్తే బయటపడుతుందా?



అమరావతి చైతన్యరథం: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులోని నిందితుల్లో కొందరిని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేశారు.. చంద్రబాబు పేరు చెబితే భారీ మొత్తం ఇస్తామంటూ వారిని ప్రలోభ పెట్టే ప్రయత్నం చేశారంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సంచలన ఆరోపణలు చేశారు.

ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, సీఐడీ చీఫ్ సంజయ్ ఇద్దరూ జగన్ మెప్పుకోసం సాక్షి మీడియా రిపోర్టర్ల కంటే ఎక్కువ అత్యుత్సాహం చూపుతూ తపన పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎక్కడో హైదరాబాద్‌లో లేక్ వ్యూ గెస్ట్ హౌస్ నుంచి జగన్ రెడ్డి కళ్లల్లో ఆనందం చూడటానికి ఇద్దరూ పోటీపడి మరీ నటించారని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, సీఐడీ చీఫ్ సంజయ్ కు హైదరాబాద్ లో ప్రెస్ మీట్ పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. సంజయ్ ప్రభుత్వ అధికారా.. వైసీపీ కార్యకర్తా. చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయాలన్న పాలకుల కుట్రలో భాగంగానే హైదరాబాద్‌లో సీఐడీ చీఫ్,పొన్నవోలు అసత్యాలు చెప్పుకొచ్చారు. చంద్రబాబు హయాంలో తీసుకొచ్చిన ఐటీ సాంకేతిక పరిజ్ఞానం వల్ల లబ్ధిపొందిన యువత గురువారం హైదరాబాద్ లో టీడీపీ అధినేతను జైలుకు పంపడం అన్యాయం.. అక్రమమని నిరసించారు. దాంతో ఏపీ ప్రభుత్వానికి చెమటలు పట్టాయి. దాంతో పొన్నవోలుని, సంజయ్ ను హైదరాబాద్ కు పంపించి, ఇక్కడ చెప్పిందే అటు, ఇటు మార్చి మాట్లాడించారు. అసత్యాలు, అవాస్తవాలు చెప్పడం సంజయ్ వల్ల కావటం లేదని, పొన్నవోలును అతనికి జతచేశారు. మీడియా ముందు వారు పడుతున్న బాధలు చూస్తుంటే జాలి వేస్తోంది. ఏదో పొడిచేస్తామని 10అంశాల మీద క్లారిటీ ఇస్తామని చెప్పిన వారు, తీరా విలేకరులు ప్రశ్నలడిగే సమయానికి దుకాణం కట్టేశారు. అఖరికి అవినీతి ఛానల్ సాక్షి కూడా ప్రసారాలు నిలిపేసింది. ఏం ప్రశ్నలు అడుగుతారో వాళ్లకు తెలుసు కాబట్టే..ఏం చెప్పాలో పొన్నవోలుకీ, సంజయ్‌కు తెలియదు కాబట్టే, సాక్షి మీడియా ప్రత్యక్ష ప్రసారాలు నిలిపేసిందని ధూళిపాళ్ల స్పష్టం చేశారు.

### జీవో నెం - 4లో తనకు అవసరమైనవే సంజయ్ చెప్పుకొచ్చారు

జీవో నెం-4 పై సంజయ్ అసత్యాలు మాట్లాడారు. దానిలో చాలా స్పష్టంగా పాయింట్ నెం-6లో స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌కు సంబంధించి సంతకాలు పెట్టాల్సిన డాక్యుమెంట్స్ ప్రభుత్వానికి ఇచ్చారని పేర్కొన్నారు. ఆ సమాచారం నాలుగు కళ్లు ఉన్న సీఐడీకి కనిపించలేదు. ఐఏఎస్ అధికారి సునీత, మరో అధికారి ప్రేమచంద్రారెడ్డితో కలిసి 2015, నవంబర్ 5, 6 తేదీల్లో గుజరాత్ రాష్ట్రాన్ని సందర్శించి అక్కడ ఈ ప్రాజెక్టు అమలవుతున్న ప్రదేశాలను సందర్శించి అక్కడి ప్రభుత్వ కార్యదర్శులతో మాట్లాడిన తరువాత సునీత మూడు విషయాలు రాశారు..

సునీత తన అభిప్రాయాలు వెల్లడించి నోట్ ఫైల్ ను తన పై అధికారి అయిన పీ.వీ. రమేష్‌కు పంపించారు. ఆ నోట్ ఫైల్‌లో ఆమె 6 క్లస్టర్లలో ముందు ఒక క్లస్టర్ ను అమలు చేసి ఫలితాలు చూద్దామనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పీవీ రమేశ్ ఆ అభిప్రాయంతో ఏకీభవించలేదు. ఆ ఫైలు మరలా ప్రధాన కార్యదర్శి ద్వారా ప్రాసెస్ అయ్యి బడ్జెట్ రిలీజ్ అర్డర్లు తయారు చేశారు. తాము విడుదల చేసిన నోట్ ఫైల్ కాపీలను పరిశీలించి నిధులు విడుదల చేయవద్దని సునీత, ఇతర అధికారులు రాసినట్లు సంజయ్ గానీ, వైసీపీ ప్రభుత్వం గానీ నిరూపించగలదా? దీనిపై చర్చకు సిద్ధమా. గుజరాత్ లో స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పనితీరు పరిశీలించాక అక్కడ అద్భుతమైన ఫలితాలు కనిపించాయని, నిస్సంకోచంగా ప్రాజెక్ట్ అమలుపై ముందుకెళ్లొచ్చని వారు చెప్పారు. వారు చెప్పిన తర్వాతే నాటి రాష్ట్రప్రభుత్వం ప్రాజెక్ట్ అమలుపై ముందడుగు వేసిందని ధూళిపాళ్ల స్పష్టం చేశారు.

### ప్రేమచంద్రారెడ్డి పేరును సంజయ్ ఎందుకు ప్రస్తావించడంలేదు?

ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, డిజైన్ టెక్, సీమెన్స్ సంస్థలు కలిసి సంతకాలు చేసిన అండర్ టేకింగ్ ఒప్పందంలో డబ్బులు ఎలా ఇవ్వాలో స్పష్టంగా ఉంది. దానిలో ప్రేమచంద్రారెడ్డి సంతకం కూడా ఉంది. సాక్షిగా గంటా సుబ్బారావు పేరు ఉంది. ఈ కేసులో ఇంతకుముందు సాక్షిగా ఉన్న సుబ్బారావుని విచారించిన సీఐడీ, కీలకవ్యక్తి అయిన ప్రేమచంద్రా రెడ్డిని వదిలేసింది. ఎందుకంటే ఆయన వైసీపీ ప్రభుత్వంలో జగన్ నమ్మిన బంటుగా పనిచేస్తున్నాడు కాబట్టి. అండర్ టేకింగ్ ఒప్పందంలో చాలా స్పష్టంగా పాయింట్ నెం-5లో రెండుపార్టీల మధ్య ఒప్పందం అయ్యాక రాష్ట్రప్రభుత్వం తన వాటాగా చెల్లించాల్సిన సొమ్ములో సగభాగం చెల్లించాలని ఉంది. పాయింట్ నెం-6 లో మొత్తం ప్రాజెక్ట్ మదింపు పూర్తయ్యాక, 2015, డిసెంబర్ 20 లోపు ఇవ్వాలని ప్రేమచంద్రా రెడ్డి స్పష్టంగా పేర్కొన్నారు. డబ్బుల విడుదలకు సంబంధించిన పత్రాలపై ప్రేమచంద్రారెడ్డి సంతకం ఉంది. గుజరాత్ వెళ్లిన కమిటీలో, డబ్బు చెల్లింపులకు సంబంధించిన ఒప్పందంలో ప్రేమచంద్రారెడ్డి పాత్ర ఉందనేది సుస్పష్టంగా కనిపిస్తుంటే, సీఐడీ చీఫ్ సంజయ్ ఎక్కడా ఆయన పేరు ప్రస్తావించలేదు. సుబ్బారావు ముఖ్యమంత్రికి ఎక్స్ అఫీషియో కార్యదర్శి గా చేసిన ఒక్క సంతకమైనా సంజయ్ చూపించగలడా అని సవాల్ చేస్తున్నాం. మొదటగా అజయ్ సహానీ, తరువాత సతీష్ చంద్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫైల్స్ పరిశీలించారనే విషయం సంజయ్‌కు తెలియదేమో అని ధూళిపాళ్ల ఎద్దేవా చేశారు.

### మదింపు చేసింది సీఐటీడీ.. డబ్బులు చెల్లించింది ప్రేమచంద్రారెడ్డే

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ మదింపు బాధ్యతను కేంద్రప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైనింగ్ కు (సీఐటీడీ) అప్పగించారు. సదరు సంస్థను మదింపు చేయమని కోరింది.. మదింపు తర్వాత ఆ సంస్థకు ఫీజుగా రూ.30 లక్షలు చెల్లించింది ప్రేమచంద్రారెడ్డే. సీఐటీడీ డైరెక్టర్ జనరల్ ఇచ్చిన సర్టిఫికెట్ ను తప్పుపడతారా? అయన్ని బెదిరించి సంతకాలు పెట్టించుకుంటే ఏదైనా చెప్పవచ్చు. ఒక డైరెక్టర్ జనరల్ హోదా ఉన్న వ్యక్తి.. తన సంస్థ ఇచ్చిన సర్టిఫికెట్ ను 8 సంవత్సరాల తరువాత కాదంటే అది చెల్లుతుందా? సీఐటీడీ సర్టిఫికెట్ తీసుకున్న, నిధులు విడుదల చేసిన ప్రేమచంద్రారెడ్డి పేరు ఎఫ్ఐఆర్ లో లేకపోవడం, ఆ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సంజయ్, ప్రభుత్వపెద్దలు పడుతున్న తంటాలు చూస్తుంటే జాలి వేస్తోందని ధూళిపాళ్ల అన్నారు.

### ప్రాజెక్ట్ భాగస్వామ్య సంస్థ జీఎస్టీ చెల్లింపులు చేయకపోతే చంద్రబాబుకి ఏం సంబంధం?

డిజైన్ టెక్ సంస్థ ఎండీ.. తమకు నాటి రాష్ట్రప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బు వివరాలు గురించి చాలా స్పష్టంగా చెప్పారు. ఎంత డబ్బు ఎప్పుడు వచ్చింది.. తాము ఎవరెవరి కి ఎంత చెల్లించామో ఆధారాలతో సహా గతంలోనే విచారణసంస్థల ముందు ఉంచారు. అవేవీ సంజయ్ కు కనిపించవు. ఇండోర్ కేంద్రంగా పనిచేసే ఆ కంపెనీ, స్కిల్ డెవలప్‌మెంట్ లో అప్ గ్రేడేషన్ కోసం మిషన్ లెర్నింగ్ లో ఉన్న కంపెనీ సీఐడీ చీఫ్‌కు షెల్ కంపెనీలా కనిపించింది. సీఐడీ చీఫ్ చెప్పిన షెల్ కంపెనీల్లో వేటికీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ తో సంబంధంలేదు. సీఐడీ చీఫ్ మీడియాకు చూపించిన కంపెనీలకు ఏపీలో అమలైన ప్రాజెక్ట్ తో సంబంధమే లేదు. గతంలో మంత్రి పెద్దిరెడ్డి ఇసుక కాంట్రాక్టులో ... జేపీ వెంచర్స్ సంస్థ సబ్ కాంట్రాక్టు ఇస్తే ప్రభుత్వానికి ఏం సంబంధం అన్నారు. దాన్ని థర్డ్ పార్టీ అంటారు. ఇక్కడ స్కిల్లర్ అనేది ఒక వెండర్ మాత్రమే... థర్డ్ పార్టీ కాదు. ఈ స్కిల్లర్ అనే సంస్థ ఇన్‌కమ్ ట్యాక్స్, సీజీఎస్‌టి, జీఎస్‌టీ వంటివి మీకు సమర్పించి సంవత్సరకాలమైంది... మొత్తం రూ.40 కోట్లు పన్నులు చెల్లించిన సంస్థ షెల్ కంపెనీ అవుతుందా? పన్నులు ఎగ్గొట్టడానికి చేసిన లావాదేవీలకు చంద్రబాబునాయుడుకి ఏం సంబంధం? ఎక్కడైనా మా పార్టీకి గానీ, మా అధ్యక్షుడికి గానీ, ఆయన కుటుంబసభ్యులకు గానీ వచ్చినట్లు ఒక్క ఆధారమైనా సీఐడీ చూపిందా? పాస్ బుక్కులోని ఎంట్రీలను తెరమీద చూపించి అది మనీ ట్రయల్ అంటున్న వీళ్ల పరిజ్ఞానం ఏ పాటిదో అర్థమవుతోందని ధూళిపాళ్ల తప్పుబట్టారు.

### కక్షసాధింపు కాక మరేమిటి?

20 నెలల్లో ఏమీ తేల్చలేని సీఐడీ.. ఇప్పుడు చంద్రబాబుని విచారిస్తే వాస్తవాలు తెలుస్తాయనడం హాస్యాస్పదం. ఐటీ శాఖకు కనిపించని అవినీతి సంజయ్‌కు.. జగన్ రెడ్డికే కనిపించడం కక్షసాధింపు కాక మరేమిటి? ఏపీ స్కిల్‌డెవలప్ మెంట్ కార్పొరేషన్‌ను కంపెనీల చట్టం కింద రిజిష్టర్ చేయడానికి సీఏ వెంకటేశ్వర్లు సహకారం తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గ్రంధి మల్లిఖార్జునరావుని మేం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించాం.. ఆయనతో మాట్లాడారా? నిధులు విడుదల చేసిన ప్రేమచంద్రారెడ్డితో మాట్లాడారా? రెండూ జరగలేదు.. కానీ ఖజానా దోపిడీ అయిందని ఉపన్యాసం ఇస్తారు. మేము అడుగుతున్న ఒకే ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పండి. కంపెనీల చట్టం కింద నాన్ ప్రాఫిట్ సంస్థగా నమోదైన ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వ్యవహారాల్లో అవకతవకలు జరిగితే కంపెనీ చట్టం కింద చర్యలు తీసుకోవాలి. మొదటగా సరఫరాదారులకు నోటీసులు ఇవ్వాలి, తరువాత అర్బిట్రేషన్ (మధ్యవర్తిత్వం) ప్రొసీడింగ్స్ నడపాలి...అప్పటికీ పరిష్కారం కాకపోతే కోర్టుకు వెళ్లాలి.. ఇవేమీ లేకుండా దొడ్డిదారిన దర్యాప్తు పేరుతో పేరు ప్రతిష్టలున్న ఒక నాయకుడిని అరెస్టు చేసి జైలుకు పంపుతారా? కంపెనీల చట్టం కింద నమోదైన ఒక సంస్థ గురించి దర్యాప్తు చేసే అధికారం ఏపీ సీఐడీకి ఉందని, ఫలానా వారి ఖాతాలోకి డబ్బులు మళ్లించారని ధైర్యముంటే ప్రజల ముందుకు వచ్చి నిరూపించాలని ధూళిపాళ్ల సవాల్ చేశారు.

### నిప్పు రాజేసిన అధికారులు...చివరకు అందులోనే మాడి మసైపోవడం ఖాయం

గతంలో జగన్మోహన్ రెడ్డి అవినీతికి సహకరించి జైలుపాలైన ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మీ లాంటి వారు, మరలా వైసీపీ ప్రభుత్వం రాగానే అవినీతి గూటికి చేరారు. అలానే ఇప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో లేని అవినీతి ఉన్నట్టు సృష్టించి, చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు సహకరించిన వారికి జగన్ రెడ్డి పదవుల ఎరవేశాడని తెలిసింది. డీజీ రఘురామిరెడ్డికి ఎంపీ టిక్కెట్ ఇస్తారని చెబుతున్నారు...అదే నిజమైతే అతన్ని చిత్తు చిత్తుగా ఓడించి, తగిన విధంగా బుద్ధిచెబుతాం. రఘురామిరెడ్డితో పాటు అతనికి సహకరించిన వారు.. సంజయ్ లాంటి వారిని ఎవరినీ వదిలేది లేదు. జగన్ రెడ్డి అండతో నిప్పు రాజేసిన అధికారులు... చివరకు అదే దావానలంలో మాడి మసైపోవడం ఖాయం. రాష్ట్రంలో సీఐడీ, ఏసీబీ విభాగాలు పెడుతున్న కేసులన్నీ రాజకీయ ప్రేరేపితమే. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో వచ్చిన అవినీతి ఆరోపణలపై ఈడీ గతంలో విచారించింది. ఈడీ విచారించి అదుపులోకి తీసుకున్న వారందరినీ హైకోర్టు నిర్దోషులుగా పరిగణించి బెయిల్ మంజూరు చేసింది. ఎక్కడా మనీ ట్రయల్ జరిగినట్టు ఆధారాలు చూపలేకపోయారని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. డిజైన్‌టెక్ సంస్థ అకౌంట్లు ఫ్రీజ్ చేస్తే వాటిని కూడా హైకోర్టు విడిపించింది. డిజైన్ టెక్ సంస్థ గతంలోనే స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పరిధిలోని శిక్షణా కేంద్రాలకు తాము ఎక్కడెక్కడ ఎన్ని పరికరాలు, ఎలాంటి సాఫ్ట్ వేర్ అందించారో స్పష్టంగా హైకోర్టుకు తెలియచేసింది. ఈడీ ఒక్కసారి కేసు విచారణ చేపట్టాక ఒకటి విచారించి..మరోటి వదిలేస్తుందా? అప్పుడు రాని చంద్రబాబు పేరు ఇప్పుడు సీఐడీ విచారణలో రావడం కుట్ర కాదా? గతంలో ఈడీ అరెస్ట్ చేసిన వారిలో కొందరితో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడి చంద్రబాబు పేరు చెప్పాలని ఒత్తిడి చేశాడు. డబ్బులు ఇస్తామని కేసులేకుండా చూస్తామని కూడా ప్రలోభపెట్టాడు. ఇంత దుర్మార్గంగా వ్యవహరించినా జగన్ రెడ్డి, అతని జేబు సంస్థ సీఐడీ 20నెలులు విచారించినా చివరకు ఏమీ తేల్చలేకపోయింది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో అవినీతి జరగలేదనడానికి ఇంతకంటే రుజువేం కావాలి? జగన్ రెడ్డి కళ్లల్లో ఆనందం చూడాలన్న తాపత్రయం తప్ప, స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో ఎక్కడా ఏ తప్పూ జరగలేదు. గతంలో 30 నుంచి 40 మందిని సీఐడీ, ఈడీ విచారించినా లేని అవినీతి, ఇప్పుడు చంద్రబాబుని విచారిస్తే బయట పడుతుందా? ప్రభుత్వ ఒత్తిడిచేస్తే సీమెన్స్ సంస్థ లేఖ ఇచ్చింది. లేఖ ఇచ్చినవారు బయటకు వచ్చి సమాధానం ఎందుకు చెప్పడం లేదంటే వైసీపీ ప్రభుత్వ భయంతోనే? రూ.371కోట్లలో రూ.70కోట్లు సీమెన్స్ గ్లోబల్, సీమెన్స్ ఇండియా సంస్థలకు వెళ్లాయని సంజయే చెబుతున్నాడు. ప్రపంచవ్యాప్తంగా పేరున్న సంస్థ సైకోలతో కోరి తలనొప్పులు తెచ్చుకోదుగా అని నరేంద్ర అన్నారు.

చైతన్యరథం

# చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకొస్తారు

## 'బాబుతో నేను' దీక్షల్లో నేతల ఉద్ఘాటన






అమరావతి చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక తప్పుడు కేసుతో అక్రమంగా అరెస్టు చేశారని పార్టీ నేతలు ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని, నియంతృత్వ పోకడలను నిరసిస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నేతలు 'బాబుతో నేను' పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు చేసి జగన్ రెడ్డి చర్యలను తూర్పారబట్టారు. చంద్రబాబు అవినీతి చేశాడు అనేందుకు అధారాలు లేకుండా కేసులు పెట్టి పైశాచిక అనందం పొందుతున్నాడన్నారు. పిచ్చోడి చేతిలో కత్తి, జగన్ రెడ్డి చేతిలో అధికారం ఒకటే అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు గతంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండున్నర లక్షల మందికి శిక్షణ ఇచ్చి, 80వేల మంది యువత మెరుగైన ఉద్యోగాలు పొందేలా చర్యలు తీసుకున్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ అనేది లేకుండా చేసి చంద్రబాబుపై కక్ష సాధింపులకు దిగడం దుర్మార్గం అన్నారు. అవినీతి జరిగిందని ఆరోపించే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలనే గతంలో విశాఖ వేదికగా జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో తమ అస్తిగా చూపించారు. అంతకు ముందు స్కిల్ డెవలప్మెంట్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని, అది తమ ఘనతే అన్నట్లు భారీ ప్రకటనలు గుప్పించుకున్నారు. అప్పుడు అవినీతి కనిపించలేదా అని ప్రశ్నించారు. సీమెన్స్ కంపెనీ అసలు ఒప్పందమే చేసుకోలేదంటూ నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా.. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకొస్తాడని తెలుగుదేశం పార్టీ నేతలు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలు చేస్తున్న దీక్షలకు జనసేన, సీపీఐ, సీపీఎం, లోక్‌సత్తా, ఎమ్మార్పీఎస్, జై భీం పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేశారు. దీక్షా శిబిరం వద్ద ఏర్పాటు చేసిన 'బాబుతో నేను' బోర్డుపై సంతకాలు చేసి తమ మద్దతు తెలియజేశారు. చంద్రబాబు జైలు నుంచి త్వరగా బయటకు రావాలని కోరుతూ పలు నియోజకవర్గాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ నిరసన దీక్షలలో పొలిట్‌బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, నక్కా ఆనందబాబు, గోరంట్ల బుచ్చియ్యచౌదరి, బొండా ఉమామహేశ్వరరావు, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు, బుద్దా నాగజగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, రెడ్డి అనంతకుమారి, కె.ఎస్ జవహర్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ళ నారాయణ, నెట్టెం రాఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, జి.వి ఆంజనేయులు, మల్లెల రాజశేఖర్ గౌడ్, బి.టి నాయుడు, బి.కె పార్థసారథి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, పులివర్తి నాని, నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్, నియోజకవర్గ, మండల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జులు తదితరులు పాల్గొన్నారు.






## సంచలన విషయం బయటపెట్టిన మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

### చంద్రబాబు అరెస్టు ఫోటోలు, వీడియోలు చూస్తూ జగన్ ఆనందం పొందాడు

### దృశ్యాలను ఎప్పటికప్పుడు తనకు ఫోన్ లో పంపించే బాధ్యత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అప్పగించారు

### రఘురామ కృష్ణరాజు విషయంలోనూ ఇలాగే జరిగింది



నెల్లూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సైకోలా వ్యవహరిస్తున్నాడని, చంద్రబాబు అరెస్టుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు చూస్తూ ఆనందించాడని మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నెల్లూరులో తన అనుచరులతో కలిసి రామనారాయణరెడ్డి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ ఆందోళనలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ.. జగన్ లండన్ వెళుతూ చంద్రబాబు అరెస్టు చేసే దృశ్యాలను ఎప్పటికప్పుడు తనకు ఫోన్‌లో పంపించే బాధ్యతను తిరుపతికి చెందిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అప్పగించారని అన్నారు. భాస్కర్ రెడ్డి ఎప్పటికప్పుడు పంపిన వీడియోలను జగన్ లండన్‌లో కూర్చుని చూస్తూ ఆనందించాడని మండిపడ్డారు. గతంలో రఘురామ కృష్ణరాజు విషయంలోనూ ఇలాగే జరిగిందని ఆనం గుర్తుచేశారు. ఈ విషయంలో జగన్ తమను పట్టించుకోకపోయినా, దూరంపెట్టినా కూడా సజ్జల రామకృష్ణా రెడ్డి, విజయసాయిరెడ్డి మీడియా ముందుకొచ్చి ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. చంద్రబాబు తరఫున వాదిస్తున్న లాయర్లు సజ్జల, విజయసాయిరెడ్డిల ఫోన్‌కాల్స్ వివరాలను అడిగే అవకాశం ఉందని, అలా జరిగితే దొరికిపోతామనే ముందుచూపుతో జగన్ ఈ బాధ్యతను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అప్పగించారని రామనారాయణ రెడ్డి చెప్పారు. మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలంటే గవర్నర్ అనుమతి కావాలని న్యాయ నిపుణులు, మాజీ ఉన్నతాధికారులు చెబుతున్నారని ఆయన గుర్తుచేశారు. చంద్రబాబు అరెస్టు విషయం తెలిసి గవర్నర్ కూడా ఆశ్చర్యపోయారని వివరించారు. ఐదు రోజులుగా విశాఖలోనే ఉన్నప్పటికీ తనకు ప్రభుత్వం ఎలాంటి సమాచారం ఇవ్వలేదని గవర్నర్ చెప్పారన్నారు. రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతోందనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు. చంద్రబాబు నిజాయతీపరుడని ఆనం స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా శిక్షణ పొందిన 87 వేల మంది విద్యార్థులు ఇప్పుడు మంచి ఉద్యోగాల్లో ఉన్నారని మీడియా చూపిస్తోందన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలోని పలు కాలేజీల్లో కొనసాగుతున్న స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కేంద్రాలను మూసివేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని, రాష్ట్రంలో పైశాచిక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో పేరున్నా.. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే అవకాశం ఉన్నా.. అవన్నీ వదులుకుని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే తన వ్యక్తిగత అభివృద్ధిని కూడా వదులుకున్న మచ్చలేని నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. జాతీయ స్థాయి నేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు కూడా చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నారని ఆనం రామనారాయణ రెడ్డి గుర్తుచేశారు.

## వచ్చే ఎన్నికల్లో వార్ వన్ సైడే

### పవన్ కళ్యాణ్ నిర్ణయంపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తాయని జనసేనాని పవన్ కల్యాణ్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. రాజమండ్రి జైల్లో చంద్రబాబును కలిసిన అనంతరం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. పవన్ కల్యాణ్ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వార్ వన్ సైడే అని అన్నారు. టీడీపీ, జనసేనలతో పాటు బీజేపీ కూడా కలిసివస్తే మరింత సంతోషమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తమ కూటమి ఘన విజయం సాధిస్తుందని, వైసీపీ సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందన్నారు. వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకరని అన్నారు. జంతువులు సింగిల్‌గా వస్తాయి, మనుషులు కలిసి వస్తారని పవన్ చక్కగా చెప్పారని వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం.. కవితకు మరోసారి ఈడీ సమన్లు..

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది. కవితకు సమన్లు జారీ చేయడంతో ఇంతకాలం సైలెంట్‌గా ఉన్న ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరోసారి కదలిక వచ్చినట్లైంది. శుక్రవారం ఢిల్లీలో హాజరు కావాలని ఈడీ ఆదేశించింది. గత మార్చిలో మూడు సార్లు ఈడీ ముందు కవిత హాజరయ్యారు. ఆ తరువాత ఈడీ కేసు స్తబ్దుగా మారింది. ఇటీవల అరుణ్ రామచంద్రన్ పిళ్లై అప్రూవర్‌గా మారిన విషయం తెలిసిందే. 164 కింద ఈడీ అధికారులకు పిళ్లై వాంగ్మూలం ఇచ్చారు. పిళ్లై దగ్గర నుంచి ఈడీ అధికారులు కీలక సమాచారం రాబట్టినట్టు తెలుస్తోంది. కవిత బినామీగా అరుణ్ రామచంద్రన్ పిళ్లైపై దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. ఇప్పటికే ఈ కేసులో సౌత్ గ్రూపులోని పలువురు సభ్యులు అప్రూవర్‌గా మారారు. అప్రూవర్‌గా మారిన అరుణ్ రామచంద్రన్ పిళ్లై, మాగుంట శ్రీనివాసరెడ్డి , ఆయన కుమారుడు రాఘవరెడ్డి శరత్ చంద్రారెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా లిక్కర్ కేసులో కొత్త అంశాలు తెరపైకి వచ్చే అవకాశం ఉంది. రానున్న కొద్ది రోజుల్లో ఢిల్లీ లిక్కర్ కేసులో మరికొన్ని కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది.

# ఆర్థిక ఉగ్రవాదులు సమాజానికి శ్రీ రంగ నీతులు!

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటులో అవినీతి జరిగిందన్న ఆరోపణల పై మాజీ సీఎం చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో జగన్ ప్రభుత్వం, సీఐడీ పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంతదారుణం. కనీసం చంద్రబాబు హెూదా, వయస్సుకు గౌరవం ఇవ్వలేదు. పౌర హక్కులు, చట్ట నియమ నిబంధనలను సీఐడీ తుంగలో తొక్కడం జగన్ రెడ్డి ప్రభుత్వ నియంత, కక్ష సాధింపు వైఖరికి నిదర్శనం. నద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబు రాత్రి పూట బస్సులో నిద్రిస్తున్న రాత్రి పదకొండు గంటల సమయంలో ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల వ్యవహరించినట్లు పోలీసులు చుట్టుముట్టి భీతావహం సృష్టించారు. రిమాండ్ రిపోర్టులో సీఐడీ ఆరోపణలకు అలాంటి ప్రాథమిక అధారాలులేవు, అన్ని రాజకీయ కుట్రలో భాగమే, ఎటువంటి అధారాలు చూపించ కుండా ఒక తప్పుడు కేసుపెట్టి చంద్రబాబు అన్యాయంగా ఇరికించారు. ఎఫ్ఐఆర్‌లో అయన పేరులేకుండా నిర్దాక్షిణ్యంగా అరెస్టు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జగన్ ప్రభుత్వం కాకి లెక్కలు, కట్టుకథలు చెబుతూ చంద్రబాబుపై విషం కక్కుతున్నారు. ఏపీని ఏకఛత్రాదిపత్యంగా ఏలుతున్న జగన్‌రెడ్డిపై నమోదు అయిన ఆర్థిక నేరస్థుల కేసులు 13 ఏళ్లుగా అఘోరిస్తున్నాయి. 11సీబీఐ, 7ఈడీ కేసుల్లో ప్రధానముద్దాయి. మనీలాండరింగ్, నేరపూరితమైన కుట్ర, మోసం, లంచాలమెత వంటి హేయమైన అభియోగాలు నెత్తిన మోస్తున్న అర్థిక నేరస్థుడు జగన్ ముఖ్యమంత్రి అయి రాజ్యం ఏలుతుంటే, ఏ తప్పు చెయ్యని చంద్రబాబుని రాజకీయ ప్రతీకారంతో అక్రమ కేసులో ఇరికించారు. నేరాన్ని నిరూపించే ఒక్క ఆధారం ప్రభుత్వం చూపలేకపోయింది. పైగా అవినీతికి పాల్పడి ఎవరైనా పట్టుబడితే వారిపై కఠిన చర్యలుంటాయని, వైసీపీ నాయకులు మహా గొప్పగా ప్రవచించడంచూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు, ఆర్థిక ఉగ్రవాదులు శ్రీరంగ నీతులు బోధించడం మన ప్రజాస్వామ్య దౌర్భాగ్యం. అన్యాయంగా, అక్రమంగా చంద్రబాబుని అరెస్టు చేసిన సైకో మనస్తత్వంపై దేశమంతా చర్చ జరుగుతుంది.

తమ తండ్రి అధికారం శాశ్వతమని తమ అవినీతిని ప్రశ్నించే వారు ఉండబోరని జగమంతా దోచుకున్న జగన్ రెడ్డి 16 నెలలు జైలు జీవితం గడిపి 11 సీబీఐ. 7 ఈడీ చార్జి షీట్లు వేయించుకొని, ప్రతి చార్జిషీటులోను ఎ1గా వున్న జగన్, ప్రతి చార్జిషీటులో 420గా మోసం కేసు నమోదు అవుతూ, ఆస్తులు జప్తు చేయించు కుంటూ జగన్ ఓ గజ్జివి అని (ఈడీ) ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్యరెక్టరేట్‌తో ముద్ర వేయించు కోన్నపెద్ద మనుషులు చంద్రబాబును అరెస్టు చేసినందుకు సంబరాలు చేసుకొవడం సిగ్గుచేటు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని దొంగ జీవోల ద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేసి దోపిడి చేసిన వేల కోట్ల ప్రజల సొమ్మును కూడా జప్తు చేసి ప్రభుత్వ ట్రెజరీలో జమచేసి ప్రజా ప్రయోజనాలకు, రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించాలి. బ్యాంకులను మోసం చేసి దేశం నుంచి పారిపోయిన ఘరానావ్యాపార వేత్తల అక్రమార్జనను బ్యాంకుల పరం చేసినట్లే తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని దొంగ జీఓల ద్వారా ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేసిన వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడి అక్రమ, అవినీతి సంపదను కూడా ప్రజల పరం చేయాలి. సీబీఐ అఫిడ విట్‌లో పేర్కొన్న రూ.43 వేల కోట్ల అవినీతి సంపదను కూడా ప్రభుత్వ ట్రెజరీలో జమ చేయాలి. రూ.43 వేల కోట్లలో ఇప్పటివరకు రూ 10 వేల కోట్ల అస్తులను జప్తు చెయ్యడం జరిగింది. మిగిలిన అవినీతి సంపదను కూడా జప్తు చేసి ప్రభుత్వానికి అప్పగించాలి. అవినీతి కేసుల విచారణ ఏళ్ల తరబడి విచారణ కొనసాగించడం వలన సాక్షులను ప్రభావితం చేసి ఆర్థిక నేరం నుండి శిక్షలు పడకుండా తప్పించుకొంటున్నారు. సుపరిపాలన అంటే సత్వరం నేరగాళ్లకు శిక్షలు పడేలా చూడటమేనని కొన్నేళ్ళ క్రితమే సుప్రీం కోర్టు భాష్యం చెప్పింది. రాజకీయ అవసరాల కోసం ఆర్థిక నేరస్తులకు కొందరు అండగా నిలవడం సమర్థ నీయం కాదు. ప్రజాధనం బాహాటంగా దోచుకొన్న వారే అందలాలు ఎక్కుతున్న వైనం విస్మరించ రానిది.అవినీతిని,ఆర్థిక నేరగాళ్లని సహించేది లేదన్న ప్రధాని నరేంద్ర మోడీ విస్పష్ట హెచ్చరిక పనికిరానిదిగా మిగిలి పోరాదు.

నీకిది, నాకది ఫార్ములా ప్రయోగించి డొల్ల కంపెనీలు సృష్టించి నిధులు సమీకరణలో మనీలాండరింగ్‌లో జగన్ పాల్పడిన అర్థిక నేరాలకు, బ్యాంకులను మోసం చేసినవారి ఆర్థిక నేరాలకు సామీప్యత వున్నది. ఫెమానిబందనల ఉల్లంఘన, మనీలాండరింగ్ వంటివి తీవ్ర నేరాలే గాకుండా ఐపిసి120బి, రెడ్ విత్ 409, 468, 471, 477, 477ఎ, అవినీతి నిరోదక చట్టం సెక్షన్లు 9, 13(2) ముడుపులు స్వీకరించడం, రెడ్‌విత్ 13(1)డి అక్రమాస్తులు కూడ బెట్టడం, నేరాలకు పాల్పడ్డారని జగన్ పై సీబీఐ చార్జి షీట్‌లో ఎన్ పోర్స్ మెంట్ డైరెక్టరేట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఇసిఐఆర్) లోపేర్కొన్నది.వీటి పై హాంకాంగ్, సింగపూర్, మారిషస్, లగ్జెంబర్గ్, బ్రిటీష్ వర్జీనియా, ఐలాండ్ వంటి ఆరు దేశాలకు లెటర్ ఆఫ్ రొగేటర్ పంపారు. జగన్ చేసిన ఆర్థిక నేరాలకు అయన అఫిడ విట్ అద్దం పడుతుంది.సీబీఐ, ఈడీ వేసిన 17 చార్జి షీట్లలో మొత్తం 31 కేసులు జగన్ నేర చరిత్రే. 47 పేజీల అఫిడ విట్ లో 18 పేజీలు ఆర్థిక నేరాల చిట్టానే. 108 మంది వ్యక్తులు, 100కు పైగా కంపెనీలు, 4 గురు మంత్రులు,10 మంది ఐఏఎస్ అధికారులు,5 గురు ఉన్నతాధికారులు గూడుపుఠాని తో జరిగిన దేశంలో అతిపెద్ద అర్థిక కుంభకోణం ఇది.జగన్ అవినీతిపై దేశ,విదేశాల్లో చర్చోప చర్చలు జరిగాయి.స్వతంత్ర భారత దేశంలో ఏ రాజకీయ నాయకుడు ఎదుర్కొనన్నిఅవినీతి కేసుల సముద్రం ఈదుతున్న వ్యక్తి జగన్. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనతికాలంలోనే వేల కోట్లు సంపద వెనకేసుకొన్నట్లు వచ్చిన అరోపణల పై వాస్తవాలు నిగ్గు తేల్చడానికి ఎంత తతంగం అవసరం అయిందో దేశ మంతా చూశారు.అటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి అయి ఏ తప్పు చెయ్యని రాజకీయ ప్రత్యర్థుల పై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతున్నారు.

జగన్ ఆర్థిక నేరాలను నిగ్గు తేల్చడానికి దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాలలో ఏక కాలంలో వందల మంది అధికారులను రంగంలోకి దించి సోదాలు నిర్వహించడం దేశ చరిత్రలోనే తొలిసారి. అధికారాన్ని పెట్టుబడిగా మార్చుకొని సరికొత్త అవినీతికి అద్దం పట్టిన విస్మయకర గాథ. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహద పడాల్సిన వనరులతో హవాలా నడిపి, లెక్క లేనన్ని బినామీ కంపెనీలతో చట్టం కళ్ళు కప్పి నేరపూరిత కుట్రకు పాల్పడిన విధానంపై దేశ వ్యాప్తంగా చర్చనీయాంశ మైంది. అయిదున్నరేళ్లు అవిరామంగా తవ్వి పోసిన ధన రాసులను ఏ అర్థిక మహా గణాంకులు లెక్క తేల్చగలరు. అయిదున్నరేళ్లలోనే 1200 రేట్లు జగన్ అవినీతి సంపద పెరిగి పోవడం,ఇంత తక్కువ సమయంలోనే అంత సంపద ఎలా సాధ్యమైందని సుప్రీం కోర్టు న్యాయ మూర్తి ప్రశ్నించడం. రూ.10 షేర్‌ను 1440కి అమ్మడం, నా సర్వీసులో ఇన్ని కోణాలు వున్న కేసును చూడలేదని సీబీఐ డైరెక్టర్ వ్యాఖ్యానించడమే జగన్ తీవ్రమైన ఆర్థిక నేరాలకు నిదర్శనం.అంతే కాదు హత్యానేరం కన్నా ఆర్థిక నేరం ప్రమాదకరమని రాజకీయ నాయకులపై వున్న కేసులను ఏడాదిలోనే పూర్తి చేయాలని గతంలోనే సుప్రీం కోర్టు పేర్కొన్నది.అలాంటి జగన్ బయంకరమైన ఆర్థిక నేరాల విచారణలో ఏళ్ల తరబడి జాప్యం జరగడం గర్హనీయం. 13 ఏళ్లుగా జగన్ కేసులలో విచారణలో పురోగతి ఎందుకు లేదో ప్రధాన మంత్రి సమాధానం చెప్పాలి. ఇటువంటి అర్థిక నేరస్తుల కేసుల విచారణను ఏళ్ల తరబడి కొనసాగించి దేశంలో ఆర్థిక నేరాలకు పాల్పడే ఆర్థిక నేరగాళ్లకు ఎటువంటి సంకేతాలు ఇవ్వదలుచుకొన్నారు. నిజంగా ఆర్థిక నేరస్తుల భరతం పట్టే ఉద్దేశం వుంటే,అర్థిక నేరస్తులు దోపిడి చేసిన సొమ్మును ప్రజలకు చేర్చాలన్న చిత్త శుద్ధి వుంటే తక్షణ మే ఎన్ పోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈ.డీ) జగన్ దోపిడి చేసిన అక్రమ సంపద అయిన రూ.43 వేల కోట్లను జప్తు చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలి. అలా జప్తు చేసిన జగన్ అస్తులను అమ్మడం ద్వారా వచ్చే నగదును ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించాలి. మని లాండరింగ్, ఇతర నేరాల విచారణను వేగవంతం చేయాలి. ఒక పక్కన ప్రత్యేక కోర్టులు పెట్టి రాజకీయ వ్యవస్థను ప్రక్షాళించాలన్న సత్సంకల్పాలు మోతెక్కుతున్నా ఎక్కడ శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. ఎల్లలెరుగని అవినీతికి పాల్పడి దేశ ద్రోహానికి ఒడిగట్టిన అర్థికనేరగాళ్ల కేసులను ఏళ్లతరబడి విచారణ కొనసాగించడాన్ని భారతప్రభుత్వం ఎలా సమర్ధించుకొంటుంది. ఆర్థిక నేరస్తుల పట్ల సింహ స్వప్నం కావాల్సిన దర్యాప్తు సంస్థలు దమ్ములేని సంస్థలుగా మిగిలిపోతున్నాయి. కేసులు, విచారణలు ఏ తప్పు చెయ్యని చంద్రబాబుకే కానీ సీబీఐ నిగ్గుతేల్చిన రూ.43 వేల కోట్ల దోపిడీ విషయంపై జగన్ సమాధానం చెప్పారా? చట్టం ముందు అందరూ సమానమే అన్న సూక్తి సామాన్యులకే కానీ జగన్‌కి వర్తించదా? ఏది ఏమైనా బ్యాంకులను మోసం చేసిన అర్థిక నేరగాళ్ల నుంచి సొమ్మును జప్తు చేసి బ్యాంకుల పరమ్ చేసిన విధంగానే అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలను మోసం చేసి ప్రజాధనం దోపిడీ చేసిన జగన్ అక్రమ సంపదను కూడా జప్తు చేసి ప్రభుత్వ ట్రెజరీలో జమచేసి రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించాలి.

## చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్ ఓయూలో విద్యార్థుల నిరసన

### - నల్ల బ్యాడ్జీలతో ఆందోళన



హైదరాబాద్ (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ ఉస్మానియా వర్సిటీ (ఓయూ)లో విద్యార్థులు నిరసనకు దిగారు. చంద్రబాబు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు, ఓయూ పరిశోధన విద్యార్థి (పీహెచ్‌డీ) తలారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ అప్రజాస్వామిక అరెస్టును చూడలేమంటూ కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోపీ, నరేందర్, మల్లేష్, కృష్ణంరాజు, దిలీప్, వెంకటేష్, ప్రదీప్, మహోత్సాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐడీ వైసీపీకి తొత్తుగా వ్యవహరిస్తోంది: మాజీ మంత్రి కోండ్రు



రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుకు భయపడేది లేదని, ప్రజల కోసం ఎంతవరకైనా పోరాడుతామని మాజీ మంత్రి రాజాం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కోండ్రు స్పష్టం చేశారు. నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రాజాం నవదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అంబేద్కర్ జంక్షన్ వద్ద రాజాం నియోజకవర్గం నాయకులు మరియు రేగిడి మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు మహిళలతో కలిసి సామూహిక రిలే నిరాహారదీక్షలో కోండ్రు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోండ్రు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఐడీ వైసీపీ ప్రభుత్వంకు తొత్తుగా వ్యవహరించిందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అక్రమకేసులు పెట్టిందని కోండ్రు ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో నియంతలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రజలు ప్రతీ విషయం గమనిస్తున్నారని రాబోయే కాలంలో ప్రతీ ఒక్కరికీ వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. పేద విద్యార్థుల జీవనోపాధికి అవసరమైన శిక్షణ ఇవ్వడం, ఉద్యోగాలు కల్పించడం స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అసలు ఉద్దేశం. నాటి చంద్రబాబు ప్రభు త్వంలో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. గుజరాత్ లో స్కిల్ ప్రాజెక్టు అమలు చేస్తున్న సీమెన్స్ ఇండియా ముందుకొచ్చి ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇస్తామని అప్పట్లో ప్రజెంటేషన్ ఇచ్చింది. సీనియర్ ఐఏఎస్‌లు గుజరాత్‌కు వెళ్లి పరిశీలించి వచ్చిన తర్వాత, వారి సిఫారసు మేరకే చంద్రబాబు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ఇంజనీరింగ్, పాలిటె క్నిక్, ఐటీఐ కాలేజీల్లో శిక్షణాకేంద్రాలను నెలకొల్పడం, అవసరమైన సదుపాయాలు కల్పించడం, శిక్షణా సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ఆ సంస్థ బాధ్యతలు. ఈ ప్రాజెక్టు వ్యయంలో ఏపీ ప్రభుత్వ వాటా ముందుగానే చెల్లించాలని సీమెన్స్ కంపెనీ కోరింది. ఇందుకు ప్రభుత్వం అంగీకరించి రెండు విడతల్లో 370 కోట్ల నిధులను విడుదల చేసిందని కోండ్రు అన్నారు.

**ఐపీసీ సెక్షన్ 409 ప్రకారం కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారన్నారు.**

నిజంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రాజె క్టులో అవినీతి జరిగితే, ప్రభుత్వం ఇచ్చిన సొమ్మంతా దుర్వినియోగమైతే, ఈ ప్రాజెక్టు శిక్షణా కేంద్రాలను సందర్శించవచ్చని, భౌతిక పరిశీలన చేయవచ్చని సర్కారు అడిట్ సంస్థకు ఎందుకు షరతులు విధించింది? టెండర్ కండీషన్లు ఎందుకు మార్చేసింది? భౌతిక పరిశీలన చేస్తే ఏ ల్యాబ్లో ఏయే పరికరాలు, కంప్యూటర్లు, సాఫ్ట్వేర్, ఇతర సాంకేతిక కిట్లు ఉన్నాయో తెలుస్తుందన్నారు. కానీ నిజాలు బయటకు రాకుండా సర్కారే తన చర్యలతో అడ్డుకుంది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడిని ఏ చట్టం ప్రకారం అరెస్ట్ చేశారని ప్రశ్నించారు.2.13 లక్షల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి 72 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం.దీనిని కుంభకోణం అని ఏ విధంగా అంటారని స్వయంగా హై కోర్టు చెప్పలేదా?అని అన్నారు.ఎఫ్ ఐఆర్ రిజిస్ట్రేషన్ చేసిన 18 నెలలకు విచారణ అధికారులు లేకుండా సీఐడీ అధికారులు ఏవిధంగా అరెస్ట్ చేస్తారు? అని అన్నారు.కోర్టు నుంచి కనీసం అమనుతి తీసుకోకుండా ఏ దుర్మార్గంగా వ్యవహరించారని అన్నారు.టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు అని కోండ్రు అన్నారు.

ఈ కార్యక్రమంలో రేగిడి మండల పార్టీ అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, గురాన రమేష్ కెంబూరు ధనుంజయ్, వావిల పల్లి క్రాంతికుమార్, కర్మేన మహేష్, విజయనగరం పార్లమెంటరీ టీసీ సెల్ అధ్యక్షులు గురవాన నారాయణ రావు, పిన్నింటి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది వాట్సాప్ నెంబర్‌కి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలు ఒక ఫోటో జత చేసి పంపించగలరు

9618727040

# కలసి సాగుతాం... సైకోను సాగనంపుతాం

**- దెందులూరులో 'బాబుతో నేను' సంతకాల సేకరణ ప్రారంభించిన ప్రత్తిపాటి**



దెందులూరు (చైతన్యరథం): టీడీపీ, జనసేన పొత్తుపై పవన్‌కల్యాణ్ ప్రకటనను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని.. రెండు పార్టీలు కలిసి పోటీ చేయాలని రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల ప్రజలు కోరుకుంటున్నదే అని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలంటే టీడీపీ, జనసేన కలిసి పోటీ చేయాలన్నది ప్రజల అకాంక్ష అని తెలిపారు. ఈ విషయంలో ఇప్పటి వరకు ఉన్న అనేక ఊహాగానాలు, అధికార వైసీపీ దుష్ప్రచారాలకు తెరదించుతూ పవన్‌కల్యాణ్ ప్రకటన చేశారని.. రాష్ట్ర రాజకీయాలు, ప్రజల క్షేమం దిశగా ఇది శుభపరిణామం అన్నారు. మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఏలూరు, దెందులూరు, ఉంగుటూరులో తెదేపా చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో పాల్గొని ప్రత్తిపాటి సంఘీభావం తెలిపారు. 'బాబుతో నేను' పేరుతో దెందులూరులో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మొదటి సంతకం చేసి 'బాబుతో నేను' పేరుతో సంతకాల సేకరణను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీకి 175 స్థానాల్లో డిపాజిట్లు కూడా రాకుండా ఓడించేందుకు ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నో రోజులుగా ఈ ప్రకటన కోసం తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎదురుచూశారని.. ఇకపై ఉమ్మడి కార్యాచరణ మేరకు అంతా కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.

## నేను సైతం అంటూ రక్త సంతకంతో బాబు కోసం

**- వినూత్నతన కార్యక్రమం చేపట్టిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం) : మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం లో నేను సైతం అంటూ రక్త సంతకంతో బాబు కోసం కార్యక్రమాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి, జిల్లా టీడీపీ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు.

ప్రపంచంలో ఉన్న తెలుగువారు అంతా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును సోషల్ మీడియాని వేదికగా ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరో 8 నెలల్లో మరలా తిరిగి రూరల్ నియోజకవర్గంలో గెలిచేది కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డేనని రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుని విడుదల చేయాలంటూ తెలుగు మహిళల పాదయాత్ర



కందుకూరు (చైతన్యరథం) : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో, తెలుగు మహిళలు ఈరోజు పాదయాత్ర నిర్వహించారు. కందుకూరులోని పార్టీ కార్యాలయము నుండి మొదలైన పాదయాత్ర, కొండముడుసుపాలెం చేరుకోగానే, అక్కడ రామాలయంలో పూజలు నిర్వహించారు. కందుకూరు పట్టణంతో పాటు అన్ని మండలాల నుంచి 50 మందికి పైగా మహిళలు మోపాడు చేరుకున్నారు. తర్వాత మోపాడు వద్ద సత్య సాయి బాబా మందిరం వరకు పాదయాత్ర నిర్వహించి, చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, చంద్రబాబు ఏ తప్పు చేయలేదని, ఎలాంటి ఆధారాలు లేకుండా ఆయనను అరెస్టు చేయడం దారుణం అన్నారు. అన్ని కుట్రలను ఛేదించుకుని, త్వరలోనే ఆయన బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు నెల్లూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి బత్తిన ఆదెమ్మ, దావులూరి శేషమ్మ, సింగమనేని పద్మ, బుజ్జమ్మ, రావి సరిత, ముప్పరాజు హారిక, అత్తంటి శ్రీలక్ష్మి, శ్రీలత, వెంకటరత్నం, ద్రాక్షాయని, పార్వతి, ఎస్తేరమ్మ, ఇంకా పలువురు పాల్గొన్నారు.

## డోన్ లో 2వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష : మన్నే సుబ్బారెడ్డి



డోన్ (చైతన్యరథం) : సైకో పాలన పై ప్రజల్ని చైతన్యవంతులు చేస్తున్నారనే మా నాయకుడుని అక్రమ అరెస్ట్ చేశారని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్ పై డోన్ పట్టణంలో నందమూరి తారక రామారావు విగ్రహము దగ్గర బాబుతో మేము సైతం అంటూ డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు 2(రెండవ) రోజు బాబుతో నేను నిరాహారదీక్ష కార్యక్రమం కొనసాగుతున్నా ఈ కార్యక్రమం క్లస్టర్ ఇంచార్జ్ బుగ్గనపల్లి రమేష్ ఆధ్వర్యంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ దీక్ష లో కూర్చున్నా టీడీపీ నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... దేశంలోనే పారదర్శక పాలనకు పెట్టింది పేరు చంద్రబాబు నాయుడుని, ప్రపంచ దేశాల అధినేతలు మెచ్చిన విజనరీ లీడర్ మన చంద్రన్నే అని , నీతికి ప్రతిరూపం... నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం చంద్రబాబుని అన్నారు.

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ఆయనకు రెండు కళ్ళు, నియంతల సైకో జగన్ సాగిస్తున్న విధ్వంస పాలనపై ప్రజల్ని చైతన్యవంతులు చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం చేపట్టి మహోద్యమంగా మార్చిన చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అక్రమ అరెస్ట్ లు చేశారని అన్నారు. మా నాయకుడు చంద్రబాబునాయుడు విడుదల చేసేంతవరకు ఈ పోరాటాలు ఆగవు అన్నారు.

**దీక్ష కార్యక్రమంలో కూర్చున్నా వారు :** రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కమిటీ నాయకులు రవీంద్ర నాయక్, యూనిట్ ఇంచార్జ్ రాముడు, యూనిట్ ఇంచార్జ్ శశికుమారప్ప, నాగరాజు, వాసు, వేంకటేశ్వర్లు,మాబుసుభాన్, నూర్ అహ్మద్, తిరుపాల్, ప్రసాద్ మౌలాలి, అర్జున్, జగదీష్, భూషనం, జనార్ధన్, పుల్లయ్య, రాధాకృష్ణ, భానుమూర్తి, రామచంద్రుడు, నాగరాజు,సుబ్బయ్య. సంఘీభావం తెలిపిన వారు: డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య,నంద్యాల జిల్లా టిడిపి బీసీ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, క్లస్టల్ ఇంచార్జ్ గోవిందు, జగదూర్తి ప్రతాప్ రెడ్డి, ఉంగరానిగుండ్ల మద్దయ్య, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## భాను కోటలో చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల కావాలని ప్రత్యేక పూజలు



పులివెందుల (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయన జైలు నుండి వెంటనే విడుదల కావాలని పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలంలో వెలసిన శ్రీ భానుకోట సోమేశ్వర స్వామి దేవాలయంలో పులివెందుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సతీమణి శ్రీమతి లతారెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. భాను కోటలోని శివునికి అభిషేకాలు, అర్చన కార్యక్రమాల తోపాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మంచి మనిషి ప్రజల మనిషి అయిన చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల కావాలని చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించినట్లు లతా రెడ్డి పేర్కొన్నారు.

## చంద్రబాబుపై అక్రమ కేసులు, అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్ష : సత్యానందరావు



పాలకొల్లు (చైతన్యరథం) : పాలకొల్లు నందు చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు, అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు సత్యానందరావు పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు, అరెస్టుకు నిరసనగా రెండవరోజు రిలే నిరాహార దీక్ష పాలకొల్లు గాంధీబొమ్మ సెంటర్ నందు జరుగుతుంది, ఆ సందర్భంగా పార్టీవారు అప్పగించిన బాధ్యతల ప్రకారం పాలకొల్లు నియోజకవర్గంలో, స్థానిక శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు, అంగర రామ్మోహనరావుతో కలసి పాల్గొని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు,కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జీ బందారు సత్యానందరావు సంఘీభావం తెలిపారు.

## మాలేపాటి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు

కావలి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, కావలి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అధ్వర్యంలో టీడీపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో దిగ్విజయంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. నాయకులు, కార్యకర్తలు సైకో పోవాలి సైకిల్ రావాలి జై బాబు జై జై బాబు అనే నినాదాలతో యువత చేపట్టిన స్లొగన్లతో సభ్రప్రాం గణం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు వి స్టాండ్ విత్ బాబు అనే నినాదంతో బలమెత్తి చాటారు. తుమ్మల హరీష్ ఆర్టిఎస్ కావలి నియోజక వర్గం కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.



## వేగుళ్ళ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రాయవరం టీడీపీ నాయకులు

మండపేట (చైతన్యరథం) : తెలుగుదేశంపార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో రాయవరం మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి వల్లూరి సాయి కుమార్ బాబు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ముందుగా ఈ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న నాయకులకు దండలు వేసి దీక్షా శిభిరాన్ని మాజీ ఎమ్మెల్సీ వి.వి.వి. చౌదరి (అబ్బు), ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. దీక్ష చేపట్టిన నాయకులకు మండపేట పట్టణ, మండల, గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో



వచ్చి వారికి సంఘీభావం తెలిపారు.

చైతన్యరథం

# అధినేతకు అండగా మేము సైతం అంటున్న ప్రవాస భారతీయులు



అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో నిరసన




అమెరికాలోని మినిపోలిస్‌లో శ్రేణుల ఆందోళన



అమెరికాలోని కొలంబియా రాష్ట్రంలో నిరసన



బాబుతో నేను అంటున్న డల్లాస్‌లోని తెలుగు ప్రజలు



కాలిఫోర్నియాలో చంద్రబాబుకు మద్దతుగా ఆందోళన




హ్యూస్టన్ నగరంలో టీడీపీ సానుభూతిపరుల మద్దతు



అట్లాంటా రాష్ట్రంలో బాబుతో నేను అంటున్న ఎన్ఆర్ఐలు



హారిస్‌బర్గ్‌లో టీడీపీ శ్రేణుల నిరసన



సిటెల్ లో తెలుగువారి రిలే నిరసన దీక్ష




న్యూజెర్సీలో ఎన్ఆర్ఐల నిరసనలు



డెట్రాయిట్ లో తెలుగువారి ఆందోళన



కాన్సాస్ సిటీలో తెలుగు ఎన్ఆర్ఐల రిలే నిరసనలు



బాబుతో నేను అంటూ షార్లెట్ లో తెలుగు టెకీల నిరసన



అమెరికాలోని చికాగోలో తెలుగు విద్యార్థుల నిరసన




శాక్రమెంటోలో ఆందోళన వ్యక్తం చేస్తున్న తెలుగు టెకీలు

# రెండో రోజు సడలని జోరు... బాబుకు మద్దతుగా దీక్షలు





చీరాలలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఎం.ఎం కొండయ్య




కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రిలే దీక్ష



తాడేపల్లిలో రామ్‌ప్రసాద్ సక్షమంలో రిలే నిరాహార దీక్ష



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో బొండా ఉమా



వేమూరులో రెండో రోజు నక్కా ఆనందబాబు ఆందోళన



గుంటూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన నేతలు



పొన్నూరులో మాజీ ఎమ్మెల్యే నరేంద్ర రిలే నిరాహార దీక్ష



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నేతల దీక్ష



గుడివాడలో వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



జంగారెడ్డిగూడెంలో టీడీపీ శ్రేణుల నిరసన



మైదుకూరులో టీడీపీ శ్రేణుల నిరసన




బద్వేలులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



ఉంగుటూరులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష



అవనిగడ్డలో శ్రేణులు రిలే నిరాహార దీక్షలు



గుడివాడలో రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆందోళన

# రెండో రోజు సడలని జోరు... బాబుకు మద్దతుగా దీక్షలు





పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురంలో



బీమవరంలో టీడీపీ శ్రేణుల ఆందోళన



తణుకులో అరిమిల్లి రాధకృష్ణ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



చంద్రగిరిలో పులివర్తి నాని ఆధ్వర్యంలో దీక్ష



బాబుతో నేను అంటున్న ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి



హిందూపురంలో టీడీపీ శ్రేణుల ఆందోళన



శ్రీశైలంలో నియోజకవర్గంలో ఆత్మకూరులో నిరాహార దీక్ష



శృంగవరపుకోటలో కోళ్ళ లలిత ఆధ్వర్యంలో దీక్ష



ప్రొద్దుటూరులో టీడీపీ శ్రేణుల నిరాహార దీక్ష



కమలాపురంలో టీడీపీ నేతల రిలే నిరాహార దీక్ష



సర్వేపల్లిలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



పాలకొల్లులో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు రిలే దీక్ష



బనగానపల్లెలో టీడీపీ నేతల రిలే నిరాహార దీక్ష



విశాఖలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన వెలగపూడి రామకృష్ణ



బిమడోలులో పార్టీ నేతల రిలే నిరాహార దీక్ష

చైతన్యరథం

# రెండో రోజు సడలని జోరు... బాబుకు మద్దతుగా దీక్షలు



టెక్కలిలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



గూడూరులో రెండో రోజు రిలే నిరాహార దీక్ష



తాడిపత్రిలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



శింగనమలలో దీక్ష చేపట్టిన శ్రేణులు



పెడనలో ఆందోళన చేస్తున్న శ్రేణులు



నెల్లూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ నేతలు



ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రియ రెండో రోజు దీక్ష



తిరువూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



మండపేటలో ఎమ్మెల్యే జోగేశ్వరరావు రిలే దీక్ష



కర్నూలులో సోమిశెట్టి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



పెనుకొండలో దీక్ష చేపడుతున్న టీడీపీ శ్రేణులు



కదిరిలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



కడపలో టీడీపీ నేతల రిలే నిరాహార దీక్ష



మడకశిరిలో రెండో రోజు టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



కావలిలో రెండోరోజు మాలేపాటి ఆధ్వర్యంలో దీక్ష

చైతన్యరథం

# రెండో రోజు సడలని జోరు... బాబుకు మద్దతుగా దీక్షలు


కొవ్వూరులో రెండో రోజు టీడీపీ శ్రేణుల ఆందోళన


రంపచోడవరంలో రెండో రోజు రిలే నిరాహార దీక్ష


డోన్ లో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


పోలవరంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


రాజానగరంలో రెండోరోజు టీడీపీ శ్రేణుల ఆందోళన


ఏలూరులో మాగంటి బాబు ఆధ్వర్యంలో దీక్ష


కామవరపుకోటలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


వైజాగ్ లో రిలే నిరాహార దీక్ష చేపట్టిన అఖిలపక్ష నేతలు


టీడీపీ యువనేత శిష్టా లోహిత్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష


నందిగామలో తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నిరసన


మర్కాపురంలో అఖిలపక్ష నేతల రిలే నిరాహార దీక్ష


పుట్టపర్తిలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన పల్లె, టీడీపీ శ్రేణులు


జగ్గయ్యపేటలో రెండోరోజు టీడీపీ శ్రేణుల ఆందోళన


పార్వతీపురంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


తంబళ్లపల్లి కొబ్బరికాయలు కొడుతున్న శ్రేణులు

# సనాతన ధర్మ నాశనమే 'ఇండియా' కూటమి ఉద్దేశం : మోదీ

**భోపాల్ :** సనాతన ధర్మం చుట్టూ ఇటీవల చెలరేగిన వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. విపక్ష ఇండియా కూటమికి భారతదేశ సంస్కృతిపై దాడి చేసి, సనాతన ధర్మాన్ని నిర్మూలించాలనే రహస్య ఎజెండా ఉందని ఆరోపించారు. స్వామి వివేకానంద, లోకమాన్య తిలక్ స్ఫూర్తిగా నిలిచిన సనాతన ధర్మాన్ని పూర్తిగా చెరిపేయాలని వీరు కోరుకుంటున్నారని, సనాతన ధర్మాన్ని నాశనం చేయాలనుకుంటున్నారని విమర్శించారు. ఈరోజు సతాన ధర్మాన్ని బహిరంగంగా విమర్శించడంతో ఈ దాడులు ప్రారంభించారని, రేపు మనపై ఈ దాడులను ముమ్మరం చేస్తారని అన్నారు. దేశంలోని సనాతనధర్మ అనుయాయులు, దేశాన్ని ప్రేమించేవారంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి ప్రజలను అడ్డుకోవాలని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని బినాలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ సహా, రాష్ట్రంలో పది కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులకు ప్రధానమంత్రి గురువారంనాడు శంకుస్థాపన చేశారు. రూ.50,700 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా బినాలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రసంగించారు. ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

**నాయకుడే లేడు...**

విపక్ష కూటమికి నాయకుడు లేడని, నాయకత్వంపై గందరగోళం ఉందని ప్రధాని విమర్శించారు. "ముంబైలో సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ఒక పాలసీ రూపొందించారు. భారతీయ సంస్కృతిపై దాడి...భారతీయుల విశ్వాసాలపై దాడి చేయడమే ఇండీ ఎలయెన్స్ విధానం" అని మోదీ అన్నారు.



**సాహసవంతుల గడ్డ బుందేల్‌ఖండ్**

ఎందరో వీరులు పుట్టిన గడ్డ బుందేల్‌ఖండ్ అని, బినా, బెట్వా ప్రజలను కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని మోదీ అన్నారు. మధ్య ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని మరింత ప్రోత్సహించేలా రూ.50,000 కోట్లతో ఈ ప్రాజెక్టులు చేపడుతున్నామని, ఈ ప్రాజెక్టులను ప్రారంభించి, ప్రజలను కలుసుకునే అవకాశం కల్పించిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ చౌహాన్‌కు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. కొన్ని రాష్ట్రాల బడ్జెట్ రూ.50,000 కోట్లు కూడా లేదని, మధ్యప్రదేశ్‌లో అంతకంటే ఎక్కువ మొత్తాన్నే అభివృద్ధి ప్రాజెక్టులకు వెచ్చించనున్నామని చెప్పారు.

**జీ-20 విజయం ప్రజావిజయం**

జీ-20 సదస్సును విజయవంతంగా నిర్వహించడం అంతా చూసారని, నిజానికి ఈ విజయం దేశ ప్రజల విజయమని మోదీ అభివర్ణించారు. ఇది 140 కోట్ల మంది ప్రజానీకం విజయమన్నారు. దేశ సమష్టి శక్తికి ఇది నిదర్శనమని చెప్పారు. దేశంలోని భిన్నత్వం, వారసత్వ సంపద జీ-20 ప్రతినిధుల మనసులను దోచుకుందని అన్నారు.

దేశ అభివృద్ధి కానీ, రాష్ట్రాల అభివృద్ధి పూర్తి పారదర్శకత్వంగా, అవినీతి రహితంగా ఉండాలని ప్రధాని అన్నారు. అప్పుడే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. దేశంలో అతిపెద్ద రాష్ట్రంగా మధ్యప్రదేశ్‌ను గుర్తించిన రోజుల్లో రాష్ట్రాన్ని చిరకాలం పాలించిన నేతలు ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అవినీతి, నేరాలకు నిలయంగా రాష్ట్రం ఉండేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో రోడ్లు, విద్యుత్, నీటి సదుపాయలకు దూరంగా రాష్ట్రం ఉండేదన్న విషయం అప్పటి జనరేషన్ ప్రజలకు తెలుసన్నారు. బీజేపీ హయాంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి రోడ్లు, ఇంటింటా విద్యుత్ వెలుగులు వచ్చాయని చెప్పారు.

కాగా, ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ మాట్లాడుతూ.. జీ-20 సదస్సుకు భారతదేశం అధ్యక్షత వహించి చారిత్రక విజయాన్ని నమోదు చేసుకుందన్నారు. జీ-20కి విజయవంతంగా అధ్యక్షత వహించిన మోదీ ఈరోజు ఇక్కడకు వచ్చారని, ఇది గర్వకారణమని అన్నారు. దేశం కోసమే కాకుండా ప్రపంచ సంక్షేమం కోసం ఎవరైనా పనిచేస్తున్నారంటే అది మోదీయేనని ప్రశంసించారు.

# ముగ్గురు ఆర్మీ అధికారుల వీరమరణం

**జమ్మూ కశ్మీర్ :** అనంత్ నాగ్ ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఆర్మీ అధికారులు, డీఎస్పీ మృతి జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డారు. అనంత్‌నాగ్‌లో ఉగ్రవాదులకు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు అధికారులు అమరులు అయ్యారు. ఈ ఎదురు కాల్పుల్లో ఆర్మీ కల్నల్ మన్ ప్రీత్ సింగ్, మేజర్ ఆశిష్ ధోన్‌చక్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ హుమాయున్ భట్‌లు వీరమరణం పొందారు. అనంత్‌నాగ్ జిల్లాలోని కోకెర్‌నాగ్ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసు అధికారి తెలిపారు. ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. అనంత్‌నాగ్‌లోని కోకెర్‌నాగ్ ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో భారీ కాల్పుల మధ్యే పోలీస్ అధికారి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాదుల కదలికలపై ఇంటెలిజెన్స్ అధికారులు అందించిన సమాచారం మేర కేంద్రభద్రతా దళాలు, జమ్మూకశ్మీర్ పోలీసులతో కలిసి గాలిస్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు.

ఒక ఇంట్లో దాక్కున్న ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మరణించారు. కాల్పులు జరిపిన ఉగ్రవాదులు లష్కరే ప్రాక్సీ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ కు చెందినవారని కూడా పోలీసు వర్గాలు తెలిపాయి. ఘటనలో కల్నల్ అక్కడి కక్కడే మరణించగా, మరో ఇద్దరు అధికారులపై కూడా తీవ్రం గా తుపాకీ కాల్పులు జరిగాయి. వారిని హెలికాప్టర్‌లో శ్రీనగర్‌లోని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందు తూ మృతి చెందారు. ఉగ్రవాదులు లష్కరే ప్రాక్సీ అయిన "ది




రెసిస్టెన్స్ ఫ్రంట్"కు చెందినవారని కూడా వర్గాలు తెలిపాయి. మన్ ప్రీత్ సింగ్ 19 రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్. రాష్ట్రీయ రైఫిల్స్ అనేది జమ్మూ కశ్మీర్‌లో పని చేస్తోన్న తిరుగుబాటు నిరోధక దళం. జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరీలోని నార్లా ప్రాంతంలో ప్రారంభమైన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. అక్కడ భద్రతా దళాలు పెద్ద మొత్తంలో పాకిస్తాన్ గుర్తులతో ఉన్న కొంత యుద్ధ సామగ్రి, వివిధ వస్తువులు, మందులను స్వాధీనం చేసుకున్నారు. సెప్టెంబరు 4వతేదీన జమ్మూకశ్మీర్‌లోని రియాసి జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక ఉగ్రవాది హతమయ్యాడు. ఎదురు కాల్పుల్లో ఓ పోలీసు అధికారి కూడా గాయపడ్డారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి లష్కరే తోయిబా గ్రూపుకు చెందిన ఉగ్రవాదులను ట్రాక్ చేస్తునే భద్రతా దళాలు గాలింపు కొనసాగిస్తున్నాయి.

# రామ్‌దేవ్ బాబాకు హైకోర్టు ఆదేశం

**- అక్టోబర్ 5న పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలి**

**జైపూర్ :** అక్టోబర్ 5న పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని యోగా గురువు రామ్‌దేవ్ బాబాను రాజస్థాన్ హైకోర్టు ఆదేశించింది. ఆయన అరెస్ట్ పై ఇచ్చిన స్టేను అక్టోబర్ 16 వరకు పొడిగించింది. ఫిబ్రవరి 2న రాజస్థాన్‌లోని బార్మర్‌లో జరిగిన ఒక మతపరమైన కార్యక్రమంలో పాల్గొన్న రామ్‌దేవ్ బాబా,



ముస్లింలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారంటూ పథాయ్ ఖాన్ అనే వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. ఫిబ్రవరి 5న చోటాన్ పోలీస్ స్టేషన్‌లో యోగా గురువుకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో విద్వేషాన్ని రెచ్చగొట్టడం, మతపరమైన మనోభావాలను కించపరచడం వంటి అభియోగాల కింద రామ్‌దేవ్ బాబాపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరడంతోపాటు అరెస్ట్ నుంచి ఊరట ఇవ్వాలని కోరుతూ రామ్‌దేవ్ బాబా రాజస్థాన్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం, పోలీసులు ఆయనను అరెస్ట్ చేయకుండా స్టే ఇచ్చింది. అలాగే మే 20 లోపు దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. అయితే పోలీస్ అధికారి ఎదుట ఆయన హాజరు కాలేదు. మరోవైపు రామ్‌దేవ్ బాబా పిటిషన్‌పై రాజస్థాన్ హైకోర్టు సోమవారం మరోసారి విచారణ జరిపింది. అక్టోబర్ 5న చోటాన్ పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని తాజాగా ఆదేశించింది. అలాగే విచారణ అధికారి పిలిచినప్పుడు ఆయన వద్దకు వెళ్లాలని పేర్కొంది. అక్టోబర్ 16న కేసు డైరీని కోర్టులో సమర్పించాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించింది. రామ్‌దేవ్ బాబా అరెస్టుపై స్టేను అప్పటి వరకు హైకోర్టు పొడిగించింది.

# బీహార్‌లో విషాదం.. బోల్తా పడిన పడవ

**- 18 మంది చిన్నారులు గల్లంతు**

**ముజఫర్‌పూర్ :** బీహార్‌లో విషాదం చోటుచేసుకుంది. పడవ బోల్తా పడి 18 మంది చిన్నారులు గల్లంతయ్యారు. ఘటన జరిగిన సమయంలో పడవలో 34 మంది ఉన్నారు. అందులో 32 మంది చిన్నారులే కావడం గమనార్హం. బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. వారంతా పక్క ఊరిలో ఉన్న పాఠశాలకు చదువుకోవడానికి వెళ్తుండగా భాగమతి నదిలో ఈ ఘటన చోటు



చేసుకుంది. మధుపూర్ పట్టి ఘాట్ సమీపంలో భాగమతి నది ఒడ్డున పడవ ప్రమాదానికి గురైంది. ప్రమాద విషయం తెలిసిన వెంటనే స్థానికులు పడవలతో సహాయక చర్యలు చేపట్టి కొంతమంది చిన్నారులను రక్షించారు. మిగిలిన వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ ఘటనపై బీహార్ ముఖ్యమంతి నితీష్ కుమార్ స్పందించారు.

జిల్లా మేజిస్ట్రేట్‌తో సహా సీనియర్ జిల్లా అధికారులను ప్రమాద స్థలానికి పంపామని తెలిపారు. విద్యార్థుల కుటుంబాలకు సహాయం చేస్తామని, వారికి మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. "రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించాలని నేను సంబంధిత జిల్లా మేజిస్ట్రేట్‌ని కోరాను. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తుంది." అని నితీష్ కుమార్ తెలిపారు. అలాగే స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ నుంచి ఒక బృందం కూడా ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది.

# రన్‌వే నుంచి పక్కకు దూసుకెళ్లిన విమానం

**- ముగ్గురికి గాయాలు**

**ముంబై :** ఒక ప్రైవేట్ విమానం రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. ఆ విమానంలోని ముగ్గురు వ్యక్తులు ఈ ప్రమాదంలో గాయపడ్డారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. బెంగళూరులోని రియల్ ఎస్టేట్ సంస్థ వీఆర్ఎస్ వెంచర్స్‌కు చెందిన లీర్‌జెట్ 45 ఎయిర్‌క్రాఫ్ట్ వీటీ-డీబీఎల్, గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నుంచి టేకాఫ్ అయ్యింది. ముంబై ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండింగ్ సందర్భంగా రన్‌వే నుంచి జారి పక్కకు



దూసుకెళ్లింది. గమనించిన ఫైర్, రెస్క్యూ బృందాలు వెంటనే ఆ రన్‌వే వద్దకు చేరుకున్నాయి. గాయపడిన ముగ్గురిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

కాగా, ప్రమాద సమయంలో ఆ ప్రైవేట్ విమానంలో ఇద్దరు సిబ్బంది, అరుగురు ప్రయాణికులు ఉన్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తెలిపింది. ముంబై విమానాశ్రయంలోని రన్‌వే 27లో ల్యాండింగ్ సందర్భంగా విమానం చక్రాలు రన్‌వేపై స్కిడ్ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొంది. భారీగా వర్షం కురుస్తుండటం వల్ల రన్‌వే సరిగా కనిపించకపోవడంతో ఈ సంఘటన జరిగినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.

# రష్యాకు సంపూర్ణ మద్దతు: కిమ్



రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ రష్యాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యుద్ధంలో తన సంపూర్ణ మద్దతును పుతిన్‌కు కిమ్ ప్రకటించారు. పోరాడాలని సూచించారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా రష్యాకు పూర్తి, బేషరతు మద్దతు ఇస్తున్నానని వెల్లడించారు. రష్యా తూర్పు ప్రాంతంలోని లాంచ్ ప్యాడ్ అయిన వస్తోని కాస్మోడ్రోమ్ వద్ద ఇద్దరు నేతలు భేటీ అయ్యారు. అత్యంత భద్రత కలిగిన సొంత రైలు లిమోసిన్లో కిమ్ రాగా పుతిన్ వచ్చి స్వాగతం పలికారు. ఆ తర్వాత రైలులోనే వారి భేటీ జరిగింది. ఆ తర్వాత కాస్మోడ్రోమ్ అంతా కలియతిరిగారు. భేటీ దాదాపు 5 గంటలపాటు జరిగింది. కిమ్ ఇంకా రెండు నగరాల్లో పర్యటిస్తారని పుతిన్ తెలిపారు. ఉత్తర కొరియా తన దగ్గర ఉన్న వేల ఆయుధ సామగ్రిని అందిస్తే ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా మరింత గట్టిగా పోరాడే అవకాశముందని సమాచారం. ప్రతిగా రష్యా నుంచి సైనిక గూఢచర్య శాటిలైట్లలో సహకారాన్ని కోరుతోంది. ఇటీవల సొంతంగా శాటిలైట్లను ప్రయోగించి ఉత్తర కొరియా విఫలమైంది. ఆర్థిక సహకారంపైనా వారిద్దరి మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. భేటీ తర్వాత కిమ్కు పుతిన్ అధికారిక విందు ఇచ్చారు. మరోవైపు భేటీ తర్వాత ఉత్తర కొరియా సముద్రంవైపు రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. అవి సముద్ర జలాల్లోనే పడ్డాయని, ఎటువంటి నష్టం జరగలేదని జపాన్ వెల్లడించింది.

# నేను గెలిస్తే ఎఫ్బీఐలో 75 శాతం ఉద్యోగులు ఇంటికే!



వాషింగ్టన్: రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతి వ్యక్తి వివేక్ రామస్వామి (38).. ప్రైమరీ పోటీలో పలు కీలక ప్రతిపాదనలు చేశారు. 2024 ఎన్నికల్లో తాను గెలిస్తే కేంద్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న వారిలో 75శాతం మందిని తొలగిస్తానని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎఫ్బీఐ వంటి అనేక సంస్థలను మూసివేస్తానని అన్నారు. ఓ అమెరికన్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన వివేక్.. విద్యాశాఖ, ఎఫ్బీఐ వంటి విభాగాలే తన లక్ష్యమన్నారు. విద్యాశాఖ, ఎఫ్బీఐ, బ్యూరో ఆఫ్ ఆల్కహాల్, పొగాకు, ఆయుధాలు పేలుడు పదార్థాలు, అణు నియంత్రణ కమిషన్, ఐఆర్ఎస్ (ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసెస్), కామర్స్ డిపార్టుమెంట్స్ లక్ష్యంగా తాను పనిచేస్తానని వివేక్ రామస్వామి పేర్కొన్నారు. 'అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే పని మొదలు పెడతాం, ఏడాది చివరి నాటికి 50శాతం మంది ఉద్యోగులను తొలగించాలని భావిస్తున్నాం. అయితే, ఈ ఉద్యోగుల్లో 30శాతం మంది వచ్చే ఐదేళ్లలో పదవీ విరమణ పొందనున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి' అని వివేక్ రామస్వామి అన్నారు. సంఖ్య పెద్దగా కనిపిస్తున్నప్పటికీ.. అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. వచ్చే నాలుగేళ్లలో ప్రస్తుతమున్న 22లక్షల మంది ఉద్యోగుల్లో 75శాతం మందిని తగ్గించడమే తమ లక్ష్యమని వివేక్ రామస్వామి పేర్కొన్నారు.

# గ్రీన్‌ల్యాండ్‌లో చిక్కుకుపోయిన క్రూయిజ్ షిప్

## - 206 మంది ప్రయాణికులు సురక్షితం



గ్రీన్‌ల్యాండ్‌లోని మారుమూల ప్రాంతంలో 206 మంది ప్రయాణికులను తీసుకెళ్తున్న లగ్జరీ క్రూయిజ్ షిప్ చిక్కుకుపోయింది. 200 మందికి పైగా ప్రయాణికులు, సిబ్బందితో కూడిన ఒక విలాసవంతమైన క్రూయిజ్ షిప్ గ్రీన్‌ల్యాండ్‌లోని మారుమూల ప్రాంతంలో చిక్కుకుపోయిందని ఇండిపెండెంట్ నివేదించింది. క్రూయిజ్ షిప్ ఆపరేటర్ ప్రయాణికులందరూ సురక్షితంగా, క్షేమంగా ఉన్నారని తెలిపారు. అయితే శుక్రవారం వరకు రెస్క్యూ షిప్ రాలేదని చెప్పారు. సెప్టెంబర్ 1న బయలుదేరిన మూడు వారాల క్రూయిజ్ షిప్ సెప్టెంబర్ 22న తిరిగి ఓడరేవుకు చేరుకోవాల్సి ఉంది.

న్యూయార్క్ పోస్ట్ తెలిపిన వివరాల ప్రకారం ప్రయాణానికి ప్రయాణీకుల నుండి క్రూయిజ్ షిప్ 33,000 డాలర్లు వసూలు చేసింది. ఫోర్బ్స్ తెలిపిన వివరాల ప్రకారం ఓషన్ ఎక్స్‌ప్లోరర్ అని పిలువబడే ఎక్స్‌పిడిషన్ క్రూయిజ్ షిప్ సోమవారం మధ్యాహ్నం సమయంలో గ్రీన్‌లాండ్ రాజధాని నౌక్ నుండి 850 మైళ్ల దూరంలో నిలిచిపోయింది. క్రూయిజ్ షిప్ ఓషన్ ఎక్స్‌ప్లోరర్ ఈశాన్య గ్రీన్‌ల్యాండ్‌లోని ఆల్పెఫ్‌జోర్డ్‌లో నిలిచిపోయిందని, స్వతాగా తనంత తాను కదల్లేదని సోమవారం మధ్యాహ్నం వెస్ట్ గ్రీన్‌లాండిక్ సమయానికి ఆర్కిటిక్ కమాండ్‌కి సందేశం వచ్చిందని డెన్మార్క్ జాయింట్ ఆర్కిటిక్ కమాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. జాయింట్ ఆర్కిటిక్ కమాండ్ కూడా మంగళవారం ఆటుపోట్లు ఉన్నప్పటికీ ఓడ ఇప్పటివరకు విడిపించుకోలేక పోయిందని వెల్లడించింది. షిప్‌లో ఎవరికీ తక్షణ ప్రమాదం లేదని, ఓడలో తగినంత సామాగ్రి ఉందని షిప్ ఆపరేటర్ అరోరా ఎక్స్‌పెడిషన్స్ చెప్పారు. సమీప సహాయం చాలా దూరంలో ఉందని తమ యూనిట్లు దూరంగా ఉన్నాయని, వాతావరణం చాలా ప్రతికూలంగా ఉందని డానిష్ మిలిటరీ జాయింట్ ఆర్కిటిక్ కమాండ్‌కు చెందిన బ్రియాన్ జెన్సన్ వెల్లడించారు.

# అమెరికాలో కాల్పుల కలకలం విద్యార్థి మృతి



అమెరికాలో మరోసారి తుపాకుల మోత మోగింది. గ్రీన్స్‌బర్గ్‌లోని ఓ పాఠశాలలో కాల్పుల కలకలం రేగింది. పాఠశాలలో జరిగిన కాల్పుల్లో ఒక విద్యార్థి మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. సమాచారం ప్రకారం.. ఈ ఘటన లూసియానా హైస్కూల్‌లో చోటుచేసుకుంది. మృతులు, క్షతగాత్రుల వివరాలను అధికారులు ఇంకా వెల్లడించలేదు. మరోవైపు ఈ ఘటనకు సంబంధించి అనుమానాస్పద దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేశారు. అలాగే శుక్రవారం వరకు పాఠశాలకు సెలవులు ప్రకటించారు. మంగళవారం నాటి కాల్పుల ఘటన తర్వాత అనుమానాస్పద దాడికి పాల్పడిన 14 ఏళ్ల విద్యార్థిని అరెస్టు చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాల్పులకు గల కారణాలు తెలియరాలేదని అన్నారు. ఈ ఘటనపై గవర్నర్ జాన్ బెల్ ఎడ్వర్డ్స్ మాట్లాడుతూ.. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో కాల్పులు జరిగినట్లు సమాచారం. ఈ ఘటన చాలా ఖండించదగినదనీ, ఇక్కడి ప్రజలు నా ఇంటికి, నా హృదయానికి దగ్గరగా ఉన్నారని ఆయన అన్నారు. ఎనిమిదేళ్లుగా తాను ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని అన్నారు.

# సౌదీ అరేబియాలో ఇద్దరు సైనికులకు మరణశిక్ష

సౌదీ అరేబియా ఇవాళ ఇద్దరు సైనికులకు మరణశిక్ష అమలు చేసింది. యెమెన్‌తో జరిగిన యుద్ధం సమయంలో ఆ ఇద్దరూ దేశ ద్రోహానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సౌదీ ప్రెస్ ఏజెన్సీ దీనిపై ప్రకటన విడుదల చేసింది. ఆ ఇద్దరుని లెఫ్టినెంట్ కల్నల్స్‌గా గుర్తించారు. ఒకరు పైలెట్ కాగా, మరొకరు చీఫ్ సర్జెంట్. అయితే ఆ ఇద్దరూ ఎటువంటి నేరానికి పాల్పడ్డారో స్పష్టంగా తెలియదు. కానీ 2017లో యెమెన్ యుద్ధ సమయంలో భారీ స్థాయిలో ఆ ఇద్దరూ సైనిక నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరణశిక్షలో భాగంగా ఆ సైనికుల తల నరికివేసినట్లు తెలుస్తోంది.

# లిబియాలో వేల సంఖ్యలో బయటపడుతున్న శవాలు..







డెర్నా: ఆఫ్రికా దేశం లిబియాలో డేనియల్ తుపాను సృష్టించిన జల విలయం పెను విషాదాన్ని మిగిల్చింది. మెరుపు వరదల ధాటికి వేల మంది కొట్టుకుపోగా.. ఇప్పుడు ఆ మృతదేహాలు తీరానికి చేరుతున్నాయి. ఈ వరదల కారణంగా మొత్తంగా 20వేల మంది వరకు మరణించి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే దొరికిన మృతదేహాల సంఖ్య 5 వేలు దాటేసిన విషయం తెలిసిందే. వరద ధాటికి రెండు డ్యామ్‌లు కొట్టుకుపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. వరదల కారణంగా వేలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. దీంతో ఎక్కడ చూసినా శవాల గుట్టలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా తూర్పు లిబియాలోని డెర్నా నగరంలో వీధుల్లో మృతదేహాలు కుప్పలుగా పడి ఉన్నాయి. మరియు ఈ వరద వేలాది మందిని సముద్రంలోకి లాగింది. మృతదేహాలు ఇప్పుడు ఒడ్డుకు కొట్టుకుపోతున్నాయని స్థానిక మంత్రి ఒకరు తెలిపారు. దీంతో సముద్ర తీరం శవాల కుప్పగా మారింది. ఈ విపత్తులో 5,300లకు పైగా మృతదేహాలను అధికారులు గుర్తించారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారు. మొత్తంగా ఈ ప్రళయంలో 18వేల నుంచి 20వేల వరకు మృతి చెంది ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు డెర్నా మేయర్ అబ్దుల్మేనమ్ అల్ ఘైతి మీడియాకు తెలిపారు. డెర్నాలో మృతదేహాలను భద్రపరిచే పరిస్థితి లేకపోవడంతో ఇతర నగరాల్లోని మార్చురీలకు తరలిస్తున్నారు. వందలాది మృతదేహాలను సామూహిక ఖననం చేస్తున్నారు. మరోవైపు వరద తీవ్రత ఎక్కువగా ఉన్న డెర్నా నగరంలో సహాయక చర్యలు చేపట్టేందుకు తుర్కియే, యూఏఈ, ఈజిప్ట్, ట్యునీషియా, ఖతార్ నుంచి సహాయక బృందాలు చేరుకున్నాయి. అయితే వరద కారణంగా రహదారులు కొట్టుకుపోవడంతో ఈ సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఇక, రోజుల తరబడి నీటిలో మృతదేహాలు ఉండటంతో అంటు వ్యాధుల ప్రబలే ముప్పు పొంచి ఉందని డెర్నా మేయర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరదల కారణంగా ధ్వంసమైన డెర్నాలోని చాలా భవనాలు 20వ శతాబ్దం మొదట్లో నిర్మించినవి కావడం గమనార్హం. అవి అప్పట్లో పర్యాటకంగా ఆకట్టుకునేవి కూడా. అయితే, గడాఫీ ప్రభుత్వం కూలిన తర్వాత ఆ ప్రాంతం అతివాద గ్రూపులకు కేంద్రంగా మారింది. ఈజిప్ట్ గతంలో అక్కడ వైమానిక దాడులు నిర్వహించింది. తరువాత హిఫ్తార్ దళాలు దానిని స్వాధీనం చేసుకున్నాయి. 2011 తర్వాత పెద్దగా మౌలిక వసతుల కల్పన జరగలేదు. దెబ్బతిన్న డ్యామ్‌లలో ఒకటి 1970లలో నిర్మించబడింది. నేతల నిర్లక్ష్య వైఖరి వల్లే భారీగా నష్టం వాటిల్లిందని ఆరోపణలు వస్తున్నాయి.

# టిడిపి ఆరోపిస్తున్నట్టే రాజమండ్రి జైలులో
# చంద్రబాబు గారి ప్రాణాలకు, భద్రతకు ముప్పు పొంచి ఉంది.



**తాజా** రేపట్నుంచి సెలవులో రాజమండ్రి జైలు సూపరింటెండెంట్ రాహుల్

**తాజా** తన భార్య అనారోగ్యం దృష్ట్యా సెలవులో సూపరింటెండెంట్ రాహుల్

**తాజా** కోస్తాంధ్ర జైళ్లశాఖ డీఐజీ రవికిరణ్‌కు జైలు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు

2 రోజులుగా రాజమండ్రి జైలు సూపరింటెండెంట్
సెలవుపై వెళ్లారని లీకులు ఇచ్చి,
నేడు అనారోగ్యం సాకుగా చూపి ఆయనని పంపించారు.